నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com





కర్నూలు | నంద్యాల
శుక్రవారం | 10 జనవరి 2025 పేజీలు 8

# మల్లన్న హుండీలో రూ. 3.39 కోట్లు

**శ్రీశైలం, మేజర్ న్యూస్ :** శ్రీశైల దేవస్థానంలోని ఉభయ దేవాలయాల్లో ఉన్న హుండీల్లో భక్తులు సమర్పించిన కానుకలను గురువారం లెక్కించారు. దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎం. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో చంద్రవతి కల్యాణ మండపంలో జరిగిన హుండీల లెక్కింపు ద్వారా దేవస్థానానికి రూ. 3,39,61,457/- నగదు రాబడిగా లభించింది. ఈ హుండీ ఆదాయాన్ని భక్తులు గత

మిగతా 2లో



హుండీ ఆదాయం లెక్కిస్తున్న దృశ్యం



ఆలయంలో కొలువుదీరిన వెంకటేశ్వర స్వామి

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** చాగలమర్రి మండలంలోని మద్దూరు గ్రామంలో క్రీ.శ. 450 సంవత్సరాల క్రితం శ్రీకృష్ణ దేవరాయల కాలంలో నిర్మించిన అతి పురాతనమైన, ఉత్తర ముఖ ద్వారంతో, రెండు తెలుగు రాష్ట్రాలలో కూడా ఏక్కడా లేని విధంగా నిర్మించిన పేరు ప్రఖ్యాతులు గాంచిన ప్రాచీన, అత్యంత వైభవం కలిగిన వైష్ణవాలయం శ్రీలక్ష్మీప్రసన్న వెంకటేశ్వరాలయం. ఈ ఆలయానికి వైకుంఠ ఏకాదశి పర్వదినాన స్వామి వారి దర్శనం కోసం సుదూర, సమీపంలోని ప్రాంతాల నుండి భక్తులు వేలాదిగా తరలి వచ్చి క్యూలో నిలబడి స్వామిని దర్శించుకుంటారు. ఈ ఏడాది జనవరి నెల 10వ తేది శుక్రవారం రోజున వైకుంఠ ఏకాదశి పర్వదినాన

మిగతా 2లో

- వైకుంఠ ఏకాదశికి ముస్తాబవుతున్న ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయం

## విష్ణువు భూలోకానికి దిగివచ్చి దర్శనమిచ్చే రోజు

# “వైకుంఠ ఏకాదశి”



ఉత్తర ముఖం ద్వారంతో ఉన్న వైష్ణవ ఆలయం

**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** వైకుంఠ ఏకాదశి పర్వదినాన వైష్ణవ ఆలయాలు భక్తులతో కిటకిటలాడుతూ గోవిందనామ స్మరణతో మారుమ్రోగుతుంటాయి. ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేపడతారు. మామూలు రోజుల్లో ఉత్తర వాకిళ్లు మూసుకుని ఉన్న ఆలయాల్లో ఈ ఏకాదశిరోజు మహావిష్ణు రూపుడు అయిన దేవదేవుడు ఆలయాల్లో ఉత్తర ద్వారం తెరిచి భక్తులకు ఆలయాల్లో కోలువై దేవతలను దర్శన బాగ్యం కలిగిస్తారు.. 2లో

ప్రతి సంవత్సర క్యాలండర్‌లోని 365 దినాల్లో 24 ఏకాదశిలు వస్తాయి.. కాని ధనుర్మాసంలో వచ్చె శుద్ద ఏకాదశికి ఓ విశిష్టత ఉంది.. దక్షిణ పయణం సాగిస్తున్న జగత్‌కు వెలుగునిచ్చె సూర్యభగవానుడు ఈ దినాన ఉత్తర పయణం ఆరంభిస్తారు..ఆదిత్యుడు దనస్సులో ప్రవేశించి మకర సంక్రమం అవుతున్న మద్యలో వచ్చే ఏకాదశి ఇది .. అంతేకాదు రాక్షసులకు , దేవతలకు జరిగిన అమృతం, గరళం విడదీసి గరలాన్ని శివుడు మిగిన దినం ధనుర్మాసఏకాదశినే..శ్రీకృష్ణుడుభగవద్గీతనుఅర్జుననికిఉపదేశం చేయడానికి ఆరంభించిన రోజుకూడా ఈఏకాదశినే..పురాణాల ప్రకారం మహా విష్ణువు గరుడ వాహనంపై వైకుంఠ ద్వారాలు తెరుచుకుని ముక్కోటి దేవతలతో భువిపైకి వచ్చి ప్రజలకు దర్శనం అందించినందున ఈ ఏకాదశిని ముక్కోటీ ఏకాదశి అని.. వైకుంఠ ద్వారాలు తెరుచుకున్నందుకు గాను వైకుంఠ ఏకాదశిగా పిలువబడుతుంది.. అందుకే భక్తులు వైష్ణవ ఆలయాల్లో ఏకాదశి వేడుకలు ఉత్తర ద్వార దర్శనంతో దేవతా మూర్తులను దర్శించుకుంటారు.

## ఉత్తరద్వార దర్శనం

# మహా పుణ్యఫలం



శ్రీ కృష్ణుడు అర్జునుడికి గీతోపదేశం చేస్తున్న దృశ్యం(ఫైల్)

- ఆదిత్యుడి ఉత్తర పయనం.. ధనుర్మాస ఏకాదశి
- శివుడు గరళాన్ని వింగిన దినం
- గీతోపదేశం ఆరంభించిన శుభఘడియ
- విష్ణువు ముక్కోటి దేవతలతో గరుడ వాహనం పై భూవిని చేరిన పర్వదినం
- నేడు వైకుంఠ ద్వారాలు తెరుచుకోనున్న ముక్కోటి (వైకుంఠ ఏకాదశి)



వైకుంఠ ద్వారం వద్ద భక్తులు (ఫైల్)

## ఓ అల్లాహ్..

# మా పాపాలను క్షమించు..

- కన్నీటి పర్యాంతమై “దువా” నిర్వహించిన ముస్లిం సోదరులు
- ప్రతి ముస్లిం కుటుంబం పై ఓ అల్లాహ్ నీ కరుణ చూపించు..
- యువతను సన్మార్గంలో నడిపించు..
- సమస్యల నుండి ప్రతి కుటంబాన్ని కాపాడూ..
- “దువా ”కార్యక్రమంలో పాల్గొన్న దాదాపు 5 లక్షల మంది ముస్లిం సోదరులు

2లో



ఇస్తేమాలో ముస్లిం సోదరులు నమాజ్ చేస్తున్న దృశ్యం

## అహెూబిలేశుని సన్నిధిలో

# అపచారం

- మద్యం మాంసాహారం సేవిస్తూ పట్టుబడిన ఆలయ సిబ్బంది



2లో

మద్యం మాసం తింటూ పట్టుబడిన ఆలయ సిబ్బంది

## ఫోక్సో కేసులో ముద్దాయికి

# మూడేళ్లు జైలు శిక్ష

- గుడ్ ట్రయల్ మానింట్ వ్యవస్థ బలపేతం
- జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్

**కర్నూలు క్రైమ్, మేజర్ న్యూస్:** ఫోక్సోలో ముద్దాయికి కర్నూలు జిల్లా స్పెషల్ ఫోక్సో కోర్టు మూడేళ్లు జైలు శిక్ష విధించడంతోపాటు రూ.20 వేలు జరిమానా విధిస్తూ గురువారం తీర్పు వెల్లడించింది. ముద్దాయిలకు కఠిన శిక్షలకై గట్టి చర్యలు చేపట్టినట్లు

మిగతా 2లో



మూడేళ్లు జైలు శిక్ష పడిన ముద్దాయి బొగ్గుల రాజేష్

**SANTHIRAM COLLEGE OF PHARMACY (AUTONOMOUS)**
(Approved by AICTE & PCI, New Delhi – Affiliated to JNTUA, Anantapuram)
NH 40, **NANDYAL** – 518501, AP. **Web:**srcpnandyal.com

**SPOT ADMISSIONS' 2024-25**

For a few unreported seats in **B.Pharm & Pharm.D** after the completion of final phase counseling of this Institution. The interested, eligible candidates can attend for the Spot Admissions along with all their educational proofs on **11/01/2025**, by 10.00 am at Principal's office.

The admissions will be made as per the guidelines of the convener, APEAPCET-2024.

Cont. No.: 9866308468 **PRINCIPAL**

**SANTHIRAM COLLEGE OF PHARMACY (AUTONOMOUS)**
(Approved by AICTE & PCI, New Delhi – Affiliated to JNTUA, Anantapuram)
NH 40, **NANDYAL** – 518501, AP. **Web:**srcpnandyal.com

**ADMISSION NOTIFICATION 2024-25 (CATEGORY-B)**

Applications are invited from the eligible candidates for admission into the I-Year B.Pharmacy & Pharm.D. Courses, under Category – B (Non-NRI) and Unfilled NRI Quota Seats for the Academic Year 2024 - 25. **Courses** : B.Pharmacy & Pharm.D

Application form and other guide lines can be obtained from the College Office or download from the College website: www.srcpnandyal.edu.in. Filled in applications should reach to the office along with required documents on or before **11.01.2025** (or) they can apply through online web portal https://cets.apsche.ap.gov.in. These admissions are subject to ratification by the competent authority.

Con: 9866308468 **PRINCIPAL**

# ఉత్తరద్వార దర్శనం మహా పుణ్యఫలం



**నేటి ఏకాదశి ఉత్సవాలకు ఘనంగా ఏర్పాట్లు :** నేడు వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా వైష్టవ ఆలయాలు ఉత్తర ద్వార దర్శనం కోసం బారీ ఏర్పాటు చేశారు. ఆలయాల్లో ఉదయం నుండి వైకుఠ నాథుడికి విశిష్ట పూజలు, పంచామృతాభిషేకం, తోపాటు మహామంగళహారతి,కార్యక్రమాలుచేపడతారు. ఉత్సవ మూర్తులనురథోత్సవాలు, పల్లకి ఉత్సవాలు నిర్వహిస్తారు.. గోవిందా.. గోవిందా అంటూ నామస్మరణతో ఉత్తర ద్వార దర్శనంతో పునీతులు అవుతారు..

(మొదటి పేజి తరువాయి)

**ఏకాదశికి ఆపేరు ఎలా .. :** ముర అనే రాక్షసుడు దురాగతాలు భరించలేక దేవతలు విష్ణువును శరణు వేడగా ఆయన మురుతో తలబడి అస్త్రం కోసం బదిరికాశ్రమంలో హైమవతి గృహలో ప్రవేశించారు. అక్కడ విస్త్రమిస్తున్న నారాయణుడిని ముర అంతమోందించబోతాడు అక్కడ ఆ సమయంలో ఓ శక్తి ఉద్భవించి మురను కంటిచూపుతో కాల్చీ వేసింది విష్ణువు సంతోశించి ఆ శక్తికి ఏకాదశి అనే నామకరణం చేశారు..

**ఉపవాస దీక్షలో .. బియ్యం వంటకాలు తినకూడదు :** మహావిష్ణువు వైకుంఠ ఏకాదశి రోజున ముర అనే రాక్షసున్ని ఓశ క్తి కంటి చూపుతో అంతమోందిచడంతో ఆ శక్తికి ఏకాదశి రోజున ముర అనే రాక్షస సంహారణతో ఉపవాసం ఉన్న వారికి వైకుంఠ ప్రాప్తి కలుగుతుందని వరం ఇచ్చారు. ఏకాదశి రోజున ముర బియ్యంలో దాక్కుంటాడు కావున ఆరోజు బియ్యంతో వండిన వంటలు తినకూడదు అని పురాణాలు తెలుపుతున్నాయి..అలా బుజిస్తే మందబుద్ధి కలుగుతుందని అందుకే ఏకాదశి రోజు బియ్యం వంటకాలు తినకూడదంటారు. అయితే ఆరోజు ఉపవాసం ఉంటే 23 ఏకాదాశి పర్వదినాలు ఉపావాస దీక్ష చేసిన పుణ్యం దక్కుతుందని నానుడి.. జాగారణ చేసి మరుసటి రోజు అన్నదాన కార్యక్రమాలు చేపట్టడం ఎంతో పుణ్య పలం ..

# విష్ణువు భూలోకానికి దిగివచ్చి దర్శనమిచ్చే రోజు "వైకుంఠ ఏకాదశి"

(మొదటి పేజి తరువాయి)

భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో స్వామిని దర్శించుకోనున్నారు. ఈ పర్వదిన ప్రాశస్త్యంపై ప్రత్యేక కథనం.

**విష్ణువు భూలోకానికి దిగివచ్చి దర్శనమిచ్చే రోజు వైకుంఠ ఏకాదశి:** ప్రముఖ అర్చకులు కైప వేంకట నరసింహ్మ శాస్త్రి,చాగలమర్రి ప్రతి నెలలో రెండు ఏకదశిలు వస్తాయని. అయితే అన్ని ఏకదశిలలో కంటే విశిష్టమైనదివైకుంఠ ఏకాదశి. ప్రతి ఏడాది ఆశాఢ మాసంలో తొలి ఎకదశి వస్తుందని దాన్ని శయన ఏకాదశిగా పిలుస్తారని వైకుంఠం అనగా విష్ణువునివాసంఅని,ఏకాదశి అనగా అమవాస్య పౌర్ణమి రోజుల మధ్య రోజు అని చాగలమర్రికి చెందిన ప్రముఖ అర్చకులు కైప వేంకట నరసింహ్మ శాస్త్రి వివరిస్తూ.. ఈ పవిత్రమైన రోజున వైకుంఠ ద్వారం లేదా స్వర్గ ద్వారాలు తెరచుకుంటాయని, వైకుంఠ ఏకాదశి రోజున ఉపవాసం ఉన్నవారు మోక్షాన్ని పొంది నేరుగా స్వర్గానికి వెళతారని, వైకుంఠ ఏకాదశి రోజున ఉత్తర ద్వారా దర్శనం సర్వపాప పరిహారం అని భక్తుల నమ్మకం. అంతేకాకుండ ఈ రోజున మహావిష్ణువు గరుడ వాహనదారుడై మూడు కోట్ల దేవతలతో భూలోకానికి దిగి వచ్చి భక్తులకు దర్శనం ఇస్తాడని అందుకే దీనికి ముక్కోటి ఏకాదశి అని కూడా అంటారు. ఈ ముక్కోటి ఏకాదశి నాడే హాలాహలం, అమృతం రెండూ పూట్టాయని పురాణాలు చెబుతున్నాయన్నారు. అందుకే ఈ పవిత్రమైన రోజున భక్తులు వేకువ జాము నుంచే ఉపవాస దీక్ష చేపడతారని, దీన్నే తోలి ఏకదశి అని, శయన ఏకాదశి అని కూడా అంటారన్నారు. ఈ పవిత్రమైన రోజున మహా విష్ణువు యోగ నిద్రలోకెళ్ళడంతో, సమస్త దేవతలు మహావిష్ణువు దర్శనానికి వెళతారని పురాణాల ద్వారా తెలుస్తుందన్నారు. అప్పుడు దేవతలందరూ ఉత్తర ద్వారంలో స్వామిని దర్శించుకుంటారని నమ్మకం. ఉత్తరం వైపు హిమాలయాలు ఉన్నాయి కావున అది మంచి దర్శనంగా కూడా పురాణాలు చెబుతున్నాయన్నారు. అందుకే భక్తులకు ఉత్తర ద్వారంలో స్వామిని గర్నించుకోనే అవణణమి అమీ మొన ఆలయాలో కమిపాద న్నారు.

**ఏకాదశికి ఉత్తర ముఖద్వారంలో స్వామిన దర్శనానికి ఏర్పాట్లు: ఆలయ అర్చకులు మామిడి కిషోర్ శర్మ, మద్దూరు గ్రామం :** మండలంలోని మద్దూరు గ్రామంలో ఉత్తర ముఖ ద్వారంతో వెలసిన శ్రీలక్ష్మీప్రసన్న వెంకటేశ్వర స్వామిని ఈ ఏడాది జనవరి 10వ తేది శుక్రవారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా భక్తులు స్వామి వారిని దర్శించుకోనేందుకు ఆలయంలో ఏర్పాట్లు చేశామని ఆలయ అర్చకులు మామిడి కిషోరశర్మ తెలిపారు. ఈ సందర్భంగా వైకుంఠ ఏకదశి పర్వదినాన విష్ణు పురాణం, హెూమం, ప్రవచనాలు, ప్రసంగాలు, స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. భక్తులందరూ స్వామిని దర్శించుకొని తరించాలని ఆయన పిలుపునిచ్చారు.



కైపా వెంకట నరసింహ శాస్త్రి ( పెద్ద శాస్త్రి )

# మల్లన్న హుండీలో రూ. 3.39 కోట్లు

(మొదటి పేజి తరువాయి)

23 రోజులలో (17.12.2024 నుండి 08.01.2025 వరకు) సమర్పించడం జరిగింది. ఈ నగదుతో పాటు 139 గ్రాముల 200 మిల్లీగ్రాముల బంగారం,5కేజీల 400గ్రాముల వెండి లభించాయి. అదేవిధంగా యుఎస్ఏ డాలర్లు 481, కెనడా డాలర్లు 35, సింగపూర్ డాలర్లు -60, యూకే ఫౌండ్స్ -20, మలేషియా రింగిట్స్ 15, కత్తారు రియాల్స్ 4.5, యూఏఈ దిర్హామ్సు-140, ఆస్ట్రేలియా డాలర్లు - 60, జపాన్ యన్స్- 1, సౌదీ అరేబియా -50, రోమనియ లియాస్ - 10, ఉగండా షిల్లింగ్స్ - 2,000, ఓమన్ బైసా - 600, ఈరోస్ - 10 పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీసీ కెమెరాలనిఘాతో ఈ లెక్కింపును చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమములో కార్యనిర్వహణాధికారి ఎం. శ్రీనివాసరావు, డిప్యూటీ కార్యనిర్వహణాధికారి ఎం. రమణమ్మ, యూనిట్ అధికారులు, పర్యవేక్షకులు, సిబ్బంది, శివసేవకులు తదితరులు పాల్గొన్నారు.

# ఓ అల్లాహ్.. మా పాపాలను క్షమించు..

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** అల్లా నీశరణు కోరుతున్నాము సమస్యల నుంచి విముక్తి కలిగించూ, ఆందోళన, దుఃఖం, బలహీనత, సోమరితనం, పిసినారితనం, అప్పుల భారం, కుటుంబ సమ్యలు, ఆర్థిక ఇబ్బందుల నుంచి విముక్తి కలిగించి అల్లా మాఫ్‌కరో అంటూ మత పెద్దలు, ముస్లీంలు సోదరులు అత్యంత భక్తి శ్రద్దలతో కన్నీటి దుఆ చేశారు. ఆత్మకూరు పట్టణంలో ఎంతో ఆర్భాటంగా మూడు రోజుల పాటు నిర్వహించిన ఇస్తేమా వేడుకల్లో చివరి రోజైన గురువారం డిల్లీ, హైదరాబాద్, ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన మత పెద్దలు దుఆ నిర్వహించగా దాదాపు 5లక్షల మంది ముస్లీం సోదరులు పాల్గొన్నారు. ప్రతి ముస్లీం కుటుంబాన్ని సమస్యల నుంచి విముక్తి కలిగించి ఆర్థిక ఇబ్బందులు, వివాహ వయస్సుకు వచ్చిన బిడ్డలకు వివాహం, ఆర్థిక ఇబ్బదలు, కుటుంబ సమస్యలు తొలగిస్తు ప్రతి రోజు ధైర్యంగా నమాజ్ చేసుకొనే విధంగా కరుణ కురిపించాలంటూ దుఆలో అల్లాను వేడుకున్నారు. అల్లా పట్ల భయము భక్తి వీడి మత్తుకు బానిసలై చెడు మార్గంలో నడుస్తున్న యువతను సన్మార్గంలో నడిపించి అల్లా సన్నిధికి వచ్చేలా అల్లా నీవు చూడాలంటూ మత పెద్దలు దుఆ చేశారు. మూడు రోజుల పాటు ఇస్తేమాలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా కాపాడినందుకు కరుణ చూపించావు, ఎక్కడ ఇస్తేమాలు జరిగిన నీ దయను ఉంచాలంటూ దుఆ చేశారు. ఇస్తేమాకు హాజరైన ముస్లీం సోదరులంతా దాదాపు గంటపాటు జరిగిన దువాలో మతపెద్దలతో ఏకీభవిస్తు అత్యంత భక్తి శ్రద్దలతో కన్నీటితో దువా చేసి ఆధ్యాత్మికతన్మయంలో మునిగిపోయారు.

## అహెూబిలేశుని సన్నిధిలో

# అపచారం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆలయంలో విధులు నిర్వహిస్తున్న కొందరు సిబ్బంది పట్టపగలే మద్యం సేవించి మాంసం తింటూ పట్టు పడడం వివాదాస్పదంగా మారింది. వివరాల్లోకికవెళ్తే ..దేశంలోనే ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన అహెూబిలం పుణ్యక్షేత్రంలో అపచారం జరిగింది. ఆలయంలో విధులు నిర్వహిస్తున్న ఐదు మంది వ్యక్తులు విది నిర్వహణ సమయంలోనే అహెూబిలం సమీపంలో మందు పార్టీ చేసుకుంటూ నిబంధనలకు విరుద్ధంగా మద్యం తాగుతూ మాంసాహారం భుజిస్తూ స్థానికులకు పట్టు పడడం వివాదాస్పదంగా మారింది. దీనిని ఆలయ అధికారులు సీరియస్ గా తీసుకొని వారిని వెంటనే సస్పెండ్ చేశారు. ఎగువ అహెూబిలం మఠం ప్రతినిధి సుదర్శన్ ఫిర్యాదు అందిన వెంటనే విచారించి నిర్ధారణ కావడంతో మాంసాహారం మద్యం సేవిస్తున్న వారిని విధుల నుంచి తొలగించారు.

# ఫోక్సో కేసులోముద్దాయికి మూడేళ్లు జైలు శిక్ష

(మొదటి పేజి తరువాయి)

జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్ తెలిపారు. వివరాల్లోకి వెళితే.. నగరంలోని బుధవారుపేటకు చెందిన బొగ్గుల రాజేష్ బేల్దార్‌గా పనిచేస్తున్నాడు. గత ఏడాది జూన్ 23వతేదీన అదే పేటకు చెందిన 10ఏళ్ల బాలిక పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తూ, లైంగికంగా బలవంతం చేశాడు. దీంతో బాలిక తల్లి యశోధ 3వ పట్టణ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో కేసు నమోదు చేసుకున్న ఎస్ఐ రెహమతుల్లా, మహిళా పీఎస్ ఎస్ఐ కొండయ్యలు దర్యాప్తు చేపట్టి సమగ్ర నివేదికను కోర్టుకు సమర్పించారు. అన్ని కోణాల్లో విచారణ చేపట్టిన కర్నూలు జిల్లా స్పెషల్ ఫోక్సో కోర్టు జడ్జి భూపాల్‌రెడ్డి నిందితుడు బొగ్గుల రాజేష్‌కు మూడేళ్లు జైలు శిక్ష, రూ.20వేల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు. స్పెషల్ పీపీలు వెంకటేశ్వరరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, దర్యాప్తు అధికారులు కర్నూలు త్రీటౌన్ ఎస్ఐ రెహమతుల్లా, మహిళా పీఎస్ ఎస్ఐ కొండయ్య, కర్నూలు త్రీటౌన్ కోర్టు కానిస్టేబుళ్లు జాన్సన్‌ఇమ్మానుయేలు, కిషోర్‌లను జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్ అభినందించారు.

# నేటి నుండే పల్లె పండుగ- పంచాయతీ వారోత్సవాలు

**తుగ్గలి, మేజర్‌న్యూస్:**



ఏపీవో హేమసుందర్

మండలంలో శుక్రవారం నుంచి పల్లె పండుగ- పంచాయతీ వారోత్సవాలు జరుగుతాయని ఉపాధి హామీ పథకం అడిషనల్ ప్రోగ్రామ్ ఆఫీసర్ హేమసుందర్ తెలిపారు. గురువారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ 10న జొన్నగిరి, కడమకుంట్ల, రాంపల్లి, వై.జి.తాండ, శభాష్‌పురం, ముక్కెళ్ల, ఎద్దులదొడ్డి, 11న గిరిగేట్ల, జి.ఎర్రగుడి, సిజి.తాండ, చెన్నంపల్లి గ్రావలల్లో వారోత్సవాలు నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ప్రభుత్వ నిధులతో నిర్మించిన సిమెంట్ రోడ్లు, డ్రైనేజీలు, మినీగోకులం షెడ్లు ప్రారంభక్షత్సవం సంబంధిత ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా చేయడం జరుగుతుందన్నారు. కావునా ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు, ప్రభుత్వ అధికారులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# ఆర్థిక శాస్త్ర అధ్యాపకుడు టి.మాదన్నకు డాక్టరేట్

**కర్నూలు ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**

నగరంలోని క్లస్టర్ యూనివర్సిఢి పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ(పురుషుల) కళాశాల ఆర్థిక శాస్త్ర అధ్యాపకుడు టి.మాదన్నకు డాక్టరేట్ వచ్చినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.ఇందిరాశాంతి తెలిపారు. సన్‌రైజ్ విశ్వవిద్యాయం ఆర్థిక శాస్త్ర విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్ అయిన గౌరవ్‌సింగాల్ పర్యవేక్షణలో పట్టణ పేదరిక నిర్మూలన పథకాలు అమలు, వాటి ప్రభావాలపై ప్రజల అవగాహణ, ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు నగరంపై పరిశోధన అనే అంశంపై విస్తృతతమైన పరిశోచన చేసినందుకు గాను టి.మాదన్నకు డాక్టరేట్ వచ్చినట్లు తెలిపారు.

# పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

**పత్తికొండ టౌన్, మేజర్ న్యూస్ :**

ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్లస్థలాలు ఇవ్వాలని సీపీఐ మండల కార్యదర్శి రాజాసాహెబ్, పట్టణ కార్యదర్శి రామాంజనేయులు డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని మడ్డిగేరి, కుమ్మరవీధి, కటిక వీధి, ఎస్సీ కాలనీలలో ఇల్లు లేని నిరుపేదలను కలుసుకొని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఇల్లు లేని పేదలకు ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయాలన్నారు. గ్రామాల్లో మూడు శెంట్లు, పట్టణాల్లో రెండు శెంట్ల ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు ఇవ్వాలని డిమాండ్ చే శారు. అనంతరం శుక్రవారం తహశీల్దార్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాను వారు జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు కారన్న, నాయకులు సిద్ద లింగప్ప, ఉపేంద్ర, అబ్బాస్, తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా ఎల్ కె ఆర్ గ్లోబల్ స్కూల్ స్పోర్ట్స్ మీట్ వేడుకలు




**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** ప్రతి దానిలో,ప్రతి విషయం లో పోటీతత్వం ఉండాలని,గెలవడానికి ప్రయత్నం చేయాలని నంద్యాల ఏఎస్పీ యుగంధర్ బాబు, రాయలసీమ యూనివర్సిటీ స్పోర్ట్స్ డైరెక్టర్ డాక్టర్ శివ కిషోర్ అన్నారు. గురువారం ఎల్ కె ఆర్ గ్లోబల్ స్కూల్ లో వార్షిక క్రీడా పోటీల వేడుకలు ఎంతో అట్ట హాసంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిథిగా నం ద్యాల ఏఎస్పి ఎన్ యుగంధర్ బాబు రాయలసీమ యూనివర్సిటీ స్పోర్ట్స్ డైరెక్టర్ డాక్టర్ శివ కిషోర్,జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి ఎం ఎన్ వి రాజు పాఠశాల చైర్మన్ జే. లక్ష్మీకాంత్ రెడ్డి హాజర య్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిం చారు.ఈసందర్భంగా ఏఎస్పీ యుగంధర్ బాబు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ కూడా రాణించాలని ఆకాంక్షించారు. అలాగే పిల్లలను మంచి మార్గంలో నడిపించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు కూడా ఉంటుందని తెలిపారు. అలాగే రాయలసీమ యూనివర్సిటీ స్పోర్ట్స్ డైరెక్టర్ డాక్ట ర్ శివ కిషోర్ మాట్లాడుతూ పిల్లల లో క్రమశిక్షణ, ఏకాగ్రతను పెంపొందించుకోవడంలో ఆటలు ఎంతగానో ముఖ్యమని తెలి పారు. క్రమశిక్షణ తో కూడిన విద్య ఎల్ కె ఆర్ గ్లోబల్ పాఠశాల లో ఉందని కొనియాడారు. విద్యార్థులలో ఎంతి క్రీడా ప్రతిభ దాగి ఉంటుందని,వారిలోని నైపు ణ్యాలను వెలికి తీసేందుకు ఉపాధ్యాయులు శ్రద్ధ చూపాలన్నారు. అదే విధంగా తల్లి తండ్రులు సైతం వారిని నిరంతరం ప్రోత్స హించాలని తెలిపారు.అప్పుడే విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభ వెలికి తీయడానికి సాధ్యమవు తుందని పేర్కొన్నారు.పాఠశాల డైరెక్టర్ కళ్యాణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పిల్లల చదువుతోపాటు, ఆటలతో పాటు, సాంస్కృతి కార్యక్రమాలలో, పోటీ పరీక్షల్లో అన్ని రంగాల్లో పిల్లల్ని ముందుకు తీసుకువెళ్లడమే ఎల్ కె ఆర్ గ్లోబల్ స్కూల్ యొక్క ముఖ్య ఉద్దేశం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిల్లలు తమ ఆట పాటల తో అలరించారు. మరియు సంక్రాంతి పండుగ యొక్క విశిష్టతను ఎంతో గొప్పగా పిల్లలు తమ నృత్యాలతో, వేషధారణలతో తెలియ జేశారు. ఆటల్లో గెలిచిన విద్యార్థులకు బహుమతులు మరియు ప్రశంసా పత్రాలు అందజేశారు. స్కూల్ డైరెక్టర్ డాక్టర్ మురళీ నాథ్ రెడ్డి పాఠశాల ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# మండల అభివృద్ధికి అధికారులందరూ సహకరించాలి

### – ఎంపిపి భాగ్యమ్మ

**ఉయ్యాలవాడ, మేజర్‌న్యూస్ :** మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచడానికి అధికారులందరూ తమవంతు కృషి చేయాలని ఎంపిపి బుడ్డా భాగ్యమ్మ అన్నారు . మండల పరిషత్ భవనంలో గురువారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడారు. అంగన్‌వాడీ కేంద్రాలకు విద్యుత్ సరఫరా పునరుద్ధరణ, ప్రభుత్వ పాఠశాలల్లో త్రాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఎపి మోడల్ స్కూల్‌కు ఉదయం 6.30 గంటలకే విద్యార్థి బస్సు వస్తున్నందు వల్ల పాఠశాల సమయం 9 గంటల వరకు విద్యార్థులు వేచి చూస్తూ ఇబ్బందులు పడుతున్నారని, ఇలా కాకుండా బస్సు సమయాన్ని సవరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాబోయే కాలమంతా సోలార్ విద్యుత్ శక్తితోనే పని జరుగుతుందని ట్రాన్స్‌కో ఎఇ చిన్న గురప్ప అన్నా రు. సూర్య ఘర్ పథకం క్రింద కేంద్ర ప్రభుత్వం సబ్సీడితో ఇస్తున్నందు వల్ల విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని



వినియోగించు కోవాలని కోరారు. రూ. కోటి 10 లక్షల అంచనా వ్యయంతో మండలం లోని రహదారులను మరమ్మత్తులు చేయిస్తు న్నట్లు ఆర్ అండ్ బి ఎఇ రెడ్డి గోవిందు తెలి పారు. ఇంజేడు, పెద్దయమ్మనూరు గ్రామాల మధ్య లో ఉన్న కాజ్ వే పునః నిర్మాణానికి రూ. 60 లక్షల నిధులు మంజూరు అయ్యా యన్నారు. రూ. కోటి 80 లక్షలతో రూపన గుడి, తుడమలదిన్నె చెరువులను అభివృద్ధి చేస్తున్నట్లు మైనర్ ఇరిగేషన్ ఎఇ రాం ప్రసాద్ తెలిపారు. వచ్చే మార్చిలో జరిగే 10 పబ్లిక్ పరీక్షలకు మండలంలో 280 మంది విద్యార్థులు హాజరవుతున్నట్లు ఎంఇఓ వీర ప్రతాప్‌రెడ్డి తెలిపారు. ఇప్పటి వరకు నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో 76 ధర ఖాస్తులు రాగా 70 ధరఖాస్తులకు పరిష్కారం చూపామని తహశీ ల్దార్ శ్రీనివాసులు తెలిపారు. పైలెట్ ప్రాజె క్టుగా ప్రభుత్వం ఎంపిక చేసిన ఎస్ కొత్తపల్లె గ్రామంలో రీ సర్వే కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నా మన్నారు. హైపర్ టెన్షన్, క్యాన్సర్, కుష్ఠు వ్యాధి గురించి వైద్య సిబ్బంది ద్వారా సర్వే చేయిస్తున్నట్లు మా యలూరు వైద్యాధికారి డా. కెనడి అన్నారు. రాగి రంగు మచ్చలను నిర్లక్ష్యం చేయవద్దని, వెంటనే వైద్యున్ని సంప్రదించాలన్నారు. పశుగ్రాసం కోసం 5 ఎకరాల లోపు సాగు భూమి ఉండి నీటి వసతి గల రైతుల నుంచి ధరఖాస్తులు కోరుతున్నట్లు హరివరం పశువైద్యాధికారి రవీంద్రనాథ్‌రెడ్డి అన్నారు. ఈ నెల 15వ తేదీ తర్వాత మండలంలోని అన్ని గ్రామాల్లో ఉన్న పశువులకు నట్టల నివారణ మందును వేస్తున్నామన్నారు. రూ. కోటి 93 లక్షలతో మండలంలో 36 పనులు చేస్తున్నట్లు పంచాయతీ రాజ్ ఎఇ వెంకటయ్య తెలిపారు. స్థానిక ఎస్సీ హాస్టల్ మరమ్మత్తుల కోసం రూ. 29 లక్షలు ఖర్చు చేస్తున్నామ న్నారు. సమావేశంలో ఎంపీడీవో ఉమామహే శ్వరరావు, అన్ని శాఖల అధికారులు, అన్ని గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# హైందవ శంఖారావం సభ దిగ్విజయం

### – విశ్వహిందూ పరిషత్ దక్షిణాంధ్ర రాష్ట్ర అధ్యక్షుడు నందిరెడ్డి సాయిరెడ్డి



మాట్లాడుతున్న నందిరెడ్డి సాయిరెడ్డి

**కర్నూలు కల్చరల్, మేజర్‌న్యూస్:** విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఈ నెల 5వతేదీన విజయవాడలో జరిగిన హైందవ శంఖారావం సభ దిగ్విజయంగా జరిగిందని విశ్వహిందూ పరిషత్ దక్షిణాంధ్ర రాష్ట్ర అధ్యక్షుడు నందిరెడ్డి సాయిరెడ్డి అన్నారు. గురువారం నగరంలోని వినాయక ఘాట్ సమావేశ మందిరంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నందిరెడ్డి సాయిరెడ్డి మాట్లాడుతూ ఇటీవల కాలంలో ఇంత పెద్ద ఎత్తున హిందూ సమాజం పాల్గొన్న సభ ఏదీ లేదన్నారు. ప్రముఖ స్వామీజీలైన రామానుజ శ్రీ చిన్న జీయర్‌స్వామిజీ, శ్రీ కమలానంద భారతి స్వామిజీ, శ్రీ శివానంద సరస్వతి మాతాజీ, కొండవీటి జ్యోతిర్మయి అమ్మ, శ్రీ విరజానందస్వామి, దత్తపీఠం గణపతి సచ్చిదానంద స్వామి ఇలా ఎందరో పీఠాధిపతులు పాల్గొన్నారన్నారు. దక్షిణాంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సోమిశెట్టి వెంకటరామయ్య మాట్లాడుతూ దక్షిణాంధ్రప్రదేశ్ 16జిల్లా నుంచి బస్సులు, కార్లు, రైళ్లలో లక్షలాదిమంది హైందర శంఖారావానికి అనేక మంది అశేష హిందూ బంధువులు తరలిరావడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంపై ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా విపరీతమైన ప్రాచుర్యం చేశారన్నారు. మీడియా మిత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. తిరుమల దేవస్థానం పాలక మండలి నిర్లక్ష్యాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. వైకుంఠ ద్వారంలో స్వామి వారిని దర్శించుకుందామని భక్తులు వస్తే ఏకంగా వారిని వైకుంఠానికే పంపేస్తారా అని ప్రశ్నించారు. ఇకపై ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలని హెచ్చరించారు. ఈ సమావేశంలో విశ్వహిందూ పరిషత్ దక్షిణాంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సోమిశెట్టి వెంకటరామయ్య, సహకార్యదర్శి ప్రాణేష్, కోశాధికారి సందడి మహేశ్వర్, విశేష సంపర్క ప్రముఖ్ ప్రతాప్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు గోవిందరాజులు, సహకార్యదర్శి గూడూరు గిరిబాబు, ఈపూరి నాగరాజు పాల్గొన్నారు.

# యుక్తవయసు బాలికలు అప్రమత్తంగా ఉండాలి

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** గ్రామీణ ప్రాంతలల్లోని యుక్తవయు బాలికలు అప్రమత్తంగా ఉండాలని ఐసీడీఎస్ సీపీడీవో లలిత న్నారు. బుధవారం తుగ్గలి మండల పరిషత్ సమావేశ భవనంలో అంగన్‌వాడి కార్యకర్తలకు కిషోర బాలికలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యుక్త వయసు బాలికలు రక్తహీనతకు గురికాకుండా ఉండే విధంగా అవగాహన కల్పించాలన్నారు. బాల్యవివాహాలు జరుగకుండా చూడాలన్నారు. కాన్పు సమయలలో గర్భవతులు తప్పనిసరిగా ఆసుపత్రుల్లో కాన్పు అయ్యే విధంగా చూడాలన్నారు. సూపరిం టెండెంట్ బాష, సూపర్‌వైజర్‌లు సుమిత్ర, అంబికా, నాగేశ్వరమ్మ, త్రివేణి పాల్గొన్నారు.

# చనిపోయిన కుటుంబాలకు నష్టపరిహారం అందించాలి

### – వైసీపీ రాష్ట్ర కార్యదర్శి తెర్నేకల్ సురేందర్‌రెడ్డి



**కర్నూలు క్రైమ్ మేజర్‌న్యూస్:** తిరుపతి వైకుంఠ ఏకాదశి టోకెన్లు జారీ చోట జరిగిన తొక్కిసలాట ఘటనలో 6మంది చనిపోవడం బాధకరమని, దీనికి రాష్ట్ర ప్రభుత్వం, టీటీడీ పాలక మండలి పూర్తిగా బాధ్యత వహించి చనిపోయిన కుటుంబాలకు తక్షణమే పెద్ద ఎత్తున నష్టపరిహారం అందిం చాలని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి తెర్నేకల్లు సురేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం తన కార్యాలయంలో ఆయన విలేఖరులతో మాట్లాడారు. ముందస్తు అవగాహనతో ఏర్పాటు చేయకపోవడం ఈ కూటమి ప్రభుత్వానికి భక్తులపై ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తుందన్నారు. పాలక మండలి వెంటనే రాజీనామా చేయాలన్నారు. అంబులెన్స్‌ను ఆకారానికి పెట్టారన్నారు. సిబ్బంది అరగంట ఆలస్యంగా రావడం వల్ల మృతుల సంఖ్య పెరిగిందన్నారు. గతంలో టీడీపీ ప్రభుత్వ హయాంలో పుష్కర సమయంలో 29మంది భక్తులు మృతిచెందారన్నారు. ఇప్పుడు 6మంది భక్తులను కూటమి ప్రభుత్వం పొట్టన పెట్టుకుందన్నారు. చనిపోయిన కుటుంబ సభ్యులను ఆదుకోవాలన్నారు. గాయపడిన వారి కూడా సహాయం అందిచాలని కోరారు.

# నాటుసారా స్థావరాలపై దాడులు

**కర్నూలు క్రైమ్ మేజర్‌న్యూస్ :** నగరంలోని బంగారుపేట, మునగాలపాడు గ్రామాల్లో గురువారం ఎక్సైజ్ పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో నాటుసారా విక్రయిస్తున్న నీలిషికారి లక్ష్మిని అరెస్టు చేసి ఆమె వద్ద నుంచి 10లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నారు. బంగారుపేటలో సుమారు 600లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేశారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ సీఐ చంద్రహాస ఎస్ఐ రెహానా, సిబ్బంది పాల్గొన్నారు.



పట్టుకున్న నాటుసారా

# విద్యుత్ వెలుగుల్లో వైకుంఠవాసుడు

### – నేడు వైకుంఠ ఏకాదశి



విద్యుత్ కాంతుల్లో ప్రధాన ఆలయం

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** వైకుంఠ ఏకాదశి పురస్కరించుకుని పట్టణంలోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయాలు విద్యుత్ వెలుగుల్లో దేదీప్యమానంగా వెలుగొందు తున్నాయి. సంజీవనగర్ కోదండ రామాల యం ప్రత్యేకంగా విద్యుత్ వెలుగులతో అత్య ంత సుందరంగా ముస్తాబు చేసినట్లు శ్రీభగవత్ సేవా సమాజ్ అధ్యక్షుడు సూరయ్య, శ్రీనివాసులు, మధుసూధన్, జయప్రకాశ్‌లు తెలిపారు. శుక్రవారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఆలయంలో స్వామివారి ఉత్తరద్వార దర్శనం కోసం ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు.

# చైతన్య పాఠశాలలో ముందస్తుగా సంక్రాంతి వేడుకలు

**కల్లూరు మేజర్ న్యూస్ :** కల్లూరు మం డలం అర్బన్ శ్రీనగర్ కాలనీలో ఉన్న కే 4 బ్రాంచ్ శ్రీ చైతన్య పాఠశాలలో ముందస్తుగా సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురువారం పాఠశాల ప్రిన్సిపల్ సుహాసిని ఆధ్వ ర్యంలో ఏర్పాటుచేసిన సంక్రాంతి వేడు కలకు పాఠశాల ఏజీఎం సురేష్,ఆర్ ఐ రామాంజనేయులు ముఖ్యఅతితులు గా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులతో మాట్లాడుతూ సంస్కృతి సాంప్రదా యాలను ఎప్పటికీ మర్చిపోకూడదని రైతులుశ్రమించి పండించిన ధాన్యం సంక్రాంతికి ఇంటికి చేరుతుందని రైతులు మొహాల్లో చిరునవ్వు కనిపిస్తుందని మన సంస్కృతి సాంప్రదాయాలను ఎప్పటికీ మరువరాదని భారతదేశం అన్ని దేశాల సంప్రదాయాలకు మూలమని కొనియాడారు. అనంతరం భోగి మంటలు వేసి,విద్యార్థుల తలలపై భోగి పళ్ళు పోశారు, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# పదో తరగతి ఉత్తీర్ణత శాతం పెరగాలి : డిఈఓ

- ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ మరియు టీచర్లకు షోకాజ్ నోటీసులు జారీ చేసిన డీఈవో
- ఆకస్మీక తనిఖీ చేసిన నంద్యాల విద్యాశాఖ అధికారి జనార్ధన్ రెడ్డి



విద్యార్థులతో మాట్లాడుతున్న డిఇఓ జనార్ధన్ రెడ్డి

**మిడుతూరు మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని కస్తూర్బా విద్యాలయం ఆదర్శ పాఠశాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెన్నకేశవ స్కూలును నంద్యాల జిల్లా డిఇఓ జనార్ధన్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. అనంతరం డిఈఓ మాట్లాడుతూకస్తూరిబా స్కూల్లో విద్యార్థులతో మమేకమై పరిస్థితులను విద్యార్థులతో అడిగి తెలుసుకున్నాడు కస్తూరిబా విద్యాలయము మరియు అధ్యాపకులపై సంతృప్తి వ్యక్తం చేశారు కేజీబీవీ పాఠశాల సిబ్బందితో మాట్లాడుతూ పిల్లలను తెలుగులో మాట్లాడే విధంగా రాయడానికి చదవడానికి అందరికీ రావాలని తెలుగు భాష లో పట్టు సాధించాలని ఉపాధ్యాయులకు తెలిపారు పదవ తరగతిలో ఉత్తీర్ణత శాతం పెరగాలని జిల్లాలో గతంలో 19వ స్థానం దక్కింది ఇప్పుడు 100 ఉత్తీర్ణత శాతం పెరగాలని నంద్యాల జిల్లా టాప్ లో ఉండాలని కోరారు . ఆదర్శ పాఠశాలలో ఆకస్మిక తనిఖీకి వెళ్ళగా విద్యార్థులు 100 మందికి గాను 20 మంది హాజరయ్యారు టీచర్స్ హాజరు కాలేదు .ప్రిన్సిపల్ సలీం పై డీఈఓ ఆగ్రహం వ్యక్తం చేశాడు టీచర్లు సరిగా రాకుంటే విద్యార్థులు ఎలా వస్తారు అని ఆగ్రహం వ్యక్తం చేశాడు.పిల్లలు విద్యాబుద్ధితోపాటు సంస్కృతి సంప్రదాయాలను అలవర్చుకోవాలని పిల్లలకు ఉపాధ్యాయులకు తెలిపారు నంద్యాల జిల్లా సైన్స్ ఫెడరేషన్ జనవరి మూడో తేదీన కార్యక్రమానికి హాజరు కానీఉపాధ్యాయులకు దాదాపుగా ఐదుగురుటీచర్స్ కు షోకాజ్ నోటీసులు ఇచ్చినట్లు డీఈఓ తెలిపారుమండలంలోని పలు పాఠశాలల్లో గురువారం జిల్లా విద్యాశాఖాధికారి జనార్దన్ రెడ్డిఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల విధుల నిర్వహణపై ఆరా తీశారు. ఈ క్రమంలో రికార్డులు సక్రమంగా నిర్వహించకపోవడం, కొందరిఉపాధ్యాయుల బోధనా సామర్థ్యాన్ని పరిశీలించారు. అలాగే విధుల్లో అలసత్వాన్ని వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించాడుమండలంలోని పలు పాఠశాలల్లో ఉపాధ్యాయుల బోధన గాడి తప్పిందని, డీఈవో అన్నారు ఈ క్రమంలో పాఠశాలల తనిఖీల సమయంలో విధుల్లో నిర్లక్ష్యంగా వుంటున్న ఉపాధ్యాయులపై డీఈవో క్రమశిక్షణ చర్యలు తీసుకుంటారన్న ప్రచారం ఉపాధ్యాయుల్లోచర్చ జరుగుతోంది ఈ కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనాథ్ కేజీబీవీ ప్రిన్సిపల్ విజయలక్ష్మి ఉపాధ్యాయ సిబ్బంది ఆదర్శ పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# యువకులకు, ఉపాధి అవకాశాలు కల్పిస్తాం

### – పాణ్యం, నందికొట్కూరు ఎమ్మెల్యేలు గౌరుచరితారెడ్డి, జయసూర్య




క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**కల్లూరు, మేజర్‌న్యూస్:** ఉమ్మడి కర్నూలు జిల్లాలలో పరిశ్రమలు స్థాపించి స్థానిక యువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి, నందికొట్కూరు ఎమ్మెల్యే జయసూర్య అన్నారు. గురువారం ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి స్వగృహంలో ఆంధ్రప్రదేశ్ నిరుద్యోగుల ఫోరం నూతన సంవత్సర క్యాలెండర్‌ను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు మాట్లాడుతూ నిరుద్యోగులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు మెగా డీఎస్సీపై తొలిసంతకచచేసి ఉద్యోగాలను భర్తీ చేస్తున్నామన్నారు. గత వైసీపీ ప్రభుత్వం ఒక్క ఉద్యోగం భర్తీ చేయక నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక పరిశ్రమలను రాష్ట్రానికి తెస్తుందని, వాటి ద్వారా నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎన్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర యువనేత బి.శ్రీరాములు, టీడీపీ నాయకలు పాలకొలను సుధాకర్‌రెడ్డి, పూసులూరు ప్రభాకర్‌రెడ్డి, నాగిరెడ్డి, ప్రభాకర్‌యాదవ్, నవ్యాంధ్రప్రదేశ్ జేఏసీ అధ్యక్షుడు అయ్యస్వామి, నరసింహరాజు, రాజన్న, రాజు, నాగరాజు, సూర్యప్రకాష్, రాముడు, వెంకటేష్, ప్రశాంత్ పాల్గొన్నారు.

# రీ సర్వేను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### : తహసీల్దార్ కె.రమాదేవి

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని పగిడిరాయి గ్రామంలో త్వరలో నిర్వహిస్తున్న రీసర్వే కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ కె.రమాదేవి పేర్కొన్నారు. గురువారం పగిడిరాయి గ్రామంలో రీసర్వేపై రైతులకు అవగాహన కార్యక్రమం, గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల నుంచి రైతులకు భూ సమ స్యలు ఉన్నాయని, ఆ సమస్యలను పరిష్కరించేం దుకు ప్రభుత్వం రీసర్వే కార్యక్రమాన్ని ప్రవేవపెట్టింద న్నారు. కావునా రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. సర్వేయర్ సుధాకర్,వీఆర్వో నయోమి, రైతులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# ఒక నేత్రదాతతో ఇద్దరికి కంటిచూపు



**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** ఒక నేత్రదాతతో ఇద్దరికి కంటిచూపు లభించిందని మానవతా ఐ డొనేషన్ కమిటీ చైర్మన గోనూరు యుగంధర్‌శెట్టి అన్నారు. నగరంలోని వెంకటాద్రినగర్‌లో నివాసముంటున్న రామాయణం భ్రమరాంబ గురువారం మృతిచెందారు. దీంతో మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ప్రెసిడెంట్ శోభన్‌బాబు, ఐ డొనేషన్ కమిటీ చైర్మన్ గోనూరు యుగంధర్‌శెట్టి నేత్రదానంపై ఆయన కుటుంబ సభ్యులు భర్త సుధాకర్, కుమారులు సుజయ్‌బాబు, సుదర్శన్, కుమార్తె సునితలకు వివరించారు. దీంతో కుటుంబ నేత్రదానంకు ఒప్పుకున్నారు. ఈ విషయాన్ని శ్రీ కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఐ బ్యాంక్ టెక్నిషియన్స్‌కు తెలుపుగా నాగన్న, ప్రదీప్ వచ్చి నేత్రాలను సేకరించారు. ఈ సందర్భంగా శోభన్‌బాబు, యుగంధర్‌శెట్టిలు మాట్లాడుతూ నేత్రదానం వల్ల మరొకరికి కంటిచూపు ఇవ్వవచ్చన్నారు. అవయవదానం పట్ల ప్రజలు అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలేపల్లి శేషయ్య, నాగేళ్ళ హరికిషన్, ప్రోగ్రామ్ కమిటీ కో–చైర్మన్ మురళి పాల్గొన్నారు.

# ఆళ్లగడ్డ రూరల్ సిఐగా బాధ్యతలు స్వీకరించిన మురళీధర్ రెడ్డి



**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ రూరల్ సి.ఐ గా దాది మురళీధర్ రెడ్డి గురువారం పదవి బాధ్యతలు చేపట్టారు. రూరల్ ఎస్సై హరి ప్రసాద్, సర్కిల్ పోలీస్ సిబ్బంది ఆయనకు ఘనంగా స్వాగతం పలికి ఘనంగా స్వాగతం పలికి పుష్ప గుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆళ్లగడ్డ రూరల్ పోలీస్ సర్కిల్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు తమ వంతు కృషి చేస్తామని అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కు పాదం మోపుతామని హెచ్చరించారు. గతంలో తాను ఆళ్లగడ్డ పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో పనిచేసిన అనుభవం దృష్ట్యా ఈ ప్రాంత పరిస్థితులపై తనకు పూర్తిస్థాయిలో అవగాహన ఉందన్నారు. రేపు వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిలంలో భక్తుల రద్దీ దృష్ట్యా పోలీస్ శాఖ తరపున అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు సీఐ మురళీధర్ రెడ్డి తెలిపారు. ప్రతి భక్తునికి శ్రీ నరసింహస్వామి దర్శనం వారి దర్శనం కలుగుతుందన్నారు. మొత్తం 60 మంది పోలీసు సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. చాగలమర్రి మండలం మద్దూరు గ్రామంలో వెలిసిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో కూడా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు సిఐ మురళీధర్ రెడ్డి తెలిపారు. అనంతరం ఆయన ఎమ్మెల్యే అఖిలప్రియను మర్యాదపూర్వకంగా కలిశారు.

# నారాయణలో ముందస్తు సంక్రాంతి సంబరాలు




**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** నగరంలోని మాధవనగర్ నారాయణ పాఠశాలలో స్కూల్ ఏజీఎం రమేష్‌కుమార్ ఆదేశాల మేరకు గురువారం సంకాంత్రి సంబరాలను ఘనంగా నిర్వహించారు. పండుగ సంబరాలకు ప్రిన్సిపాల్ మహమ్మద్‌అల్తాఫ్ ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు పండుగ విశిష్టతను వివరించారు. పల్లె ప్రజలు ఆనందోత్సహాలతో మూడు రోజులపాటు జరుపుకునే తెలుగు పండుగ సంక్రాంతి అని, ఈ ఉత్సవాలను కొందరు నెలరోజులపాటు జరుపుకోగా, దక్షిణ భారతదేశంలోని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాల్లో పండుగను భోగీ, మకర సంక్రాంతి, కనుమ పేర్లతో పిలుస్తారని గుర్తు చేశారు. సంక్రాంతి పండుగ రైతులకు చేతికి వచ్చే సమయం కాబట్టి తమను భోగభాగ్యాలతో ఎప్పటికీ ఇలాగే ఉంచమని, కోరుకుంటూ ధాన్యం, పాలు కలిపి వండిన నైవేద్యంతో ఇంద్రుణ్ని, విష్ణువుని పూజిస్తారన్నారు. అనంతరం విద్యార్థులకు గాలిపటాలు ఎగురవేయడం, ముగ్గుల పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబరచిన వారికి బహుమతులు అందజేశారు. చివరగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఏడీ వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపాల్ నాగేశ్వరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వైకుంఠ ఏకాదశికి ముస్తాబైన వెంకటేశ్వర స్వామి ఆలయాలు






**ఓర్వకల్లు,మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కాల్వ, ఉయ్యాలవాడ గ్రామాలలోని వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా వెంకటేశ్వర స్వామి ఆలయాలు భక్తులకు ఉత్తర ద్వారంలోస్వామి వారిని దర్శించుకునేందుకు ఆలయ అధికారులు సభ్యులు ముస్తాబు చేశారు. భక్తులు ఉత్తర ద్వారంలో స్వామివారిని దర్శించుకోవాలని వచ్చిన భక్తులకు భోజన వసతులు ఏర్పాటు చేయడమైనదని తెలిపారు.

# నేడు వైకుంఠ ఏకాదశి

### – అంగరంగ వైభవంగా తయారైన వైష్ణవ దేవాలయాలు



**కర్నూలు కల్చులర్, మేజర్ న్యూస్:** నగరంలో వైకుంఠ ఏకాదశి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఆలయాల నిర్వహకులు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశారు. వైష్ణవ దేవాలయాల్లో భక్తులకు ఉత్తర ద్వార దర్శనం కల్పించనున్నారు. శుక్రవారం తెల్లవారుజామున 3గంటల నుంచే భక్తులకు ఉత్తర ద్వార దర్శనం ఏర్పాటు చేశారు. నగరంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం, శ్రీ సూర్యనారాయణస్వామి ఆలయం, వెంకటరమణ కాలనీలోని శ్రీ లక్ష్మి వెంకటేశ్వరస్వామి ఆలయాలను అంగరంగ వైభవంగా తీర్చిదిద్దారు. రాత్రి 10గంటల తర్వాత దేవాలయాలను మూసివేయనున్నారు.

# తల్లుల్లో మంచి అవగాహన కల్పించాలి



అంగన్‌వాడీ కేంద్రంలో ఉన్న చిన్నారులతో మాట్లాడుతున్న కలెక్టర్



రికార్డులను పరిశీలిస్తున్న కలెక్టర్

బోర్డును పరిశీలిస్తున్న కలెక్టర్

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** అంగన్‌వాడీ కేంద్రాల్లోని పిల్లల్లో వయస్సుకు తగ్గ బరువు, ఎత్తు, ఎత్తుకు తగ్గ బరువు ఉండేలా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటూ తల్లుల్లో కూడా మంచి అవగాహన తీసుకుని రావాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి అంగన్‌వాడీ కార్యకర్తలను ఆదేశించారు. నంద్యాల మండలంలోని కొత్తపల్లి సాక్షం అంగన్‌వాడీ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. సాక్షం అంగన్‌వాడీ కేంద్రానికి కే టాయించిన ఫ్రీ స్కూల్ మెటీరియల్‌లోని 12 రకాల వస్తువులను, అంగన్‌వాడీ కేంద్రంలోని పిల్లల ఎత్తులు, బరువులను చూసి సంబంధిత వివరాలు పొందుపరిచిన లోపపోషణ, గ్రోత్ రికార్డులను కలెక్టర్ పరిశీలించారు. అలాగే తల్లులకు ఇచ్చే టేక్ హోం రేషన్‌లో అందించే న్యూట్రిషన్ కిట్స్, డ్రింకింగ్ వాటర్, ఆర్‌ఓ ప్లాంట్, పోషణ వాటికలను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రీ స్కూల్ పిల్లల్లో అన్ని రకాల అభివృద్ధి పనులను పెంపొందించడానికి కృషి చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్త ఈశ్వరమ్మ టీం సభ్యుల పనితీరును కలెక్టర్ అభినందించారు. ఇంకా అంగన్‌వాడీ కేంద్రానికి కావాల్సిన సదుపాయాల గురించి అడిగి తెలుసుకుంటూ అవసరమైన సౌకర్యాలను వెంటనే సమకూర్చేలా చర్యలు తీసుకోవాలని స్త్రీ శిశు సంక్షేమ శాఖ పీడీ లీలావతిని కలెక్టర్ ఆదేశించారు. నిర్మాణ దశలో ఉన్న రైన్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ పూర్తికానందున సంబంధిత వివరాలను తెలుసుకుంటూ సచివాలయ సిబ్బందికి తగు ఆదేశాల జారీ చేశారు. అనంతరం ఎన్.కొత్తపల్లి ఎంపీపీ ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేస్తూ మధ్యాహ్న భోజన పథక అమలు, ఉపాధ్యాయ సిబ్బంది తదితర వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

# దైవ భక్తికి ప్రతీక ఇస్తేమా – మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి




పాత్రికేయులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** ప్రతి ఒక్కరిని చెడు మార్గాల నుంచి తప్పించి అల్లామార్గంలో నడిపించి దైవభక్తిని పెంపొందించేందుకు ఉమామి తబ్లిగీ ఇస్తేమా ప్రతీకగా నిలుస్తుందని టిడిపి సీనియర్ నాయకులు, మాజి ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆత్మకూరు పట్టణ శివార్లలో ఏర్పాటు చేసిన ఉమామి తబ్లిగీ ఇస్తేమాను గురువారం బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి సందర్శించి ఇస్తేమాలో పాల్గొన్న ముస్లీం సోదరులందరికి శుభాకాంక్షలు తెలిపారు. భారి ఎత్తున ఇస్తేమా జరిగేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్ని వసతులు ఏర్పాటు చేసి నిధులు కేటాయించి, ప్రశాంతంగా జరిగేలా సహకరించిన అన్నిశాఖల అధికారులకు నంద్యాల ఎంపి బైరెడ్డి శబరి తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అనంతరం బైరెడ్డి మాట్లాడుతూ ముస్లీంలు అల్లామార్గాన్ని వీడి చెడు మార్గాల్లో నడుస్తు అల్లాపట్ల భయం భక్తి లేకుండా ఇష్టానుసారంగా మద్యానికి బానిసలై నమాజ్‌కూడా చదవే స్థితిలో లేరని, అల్లా ఆత్మకూరు ప్రాంత ప్రజల క్షేమం కోసం ఇస్తేమాను ఏర్పాటు చేశారని , ఇస్తేమా ద్వారా అల్లా మత పెద్దల ద్వారా బోధనలు చేశారన్నారు. ఇస్తేమాలో చూపించిన అల్లా మార్గంలో ప్రతి ముస్లీం నడవాలని, దేవుడి పట్ల భయము, భక్తి కలిగి ఉండి తల్లిదండ్రులను పూజిస్తు సమాజంలో స్నేహపూర్వకంగా మెలగాలన్నారు. అన్ని మతాలను గౌరవిస్తు సన్మార్గమై అల్లా మార్గంలో నడవాలని కోరారు. ఇలాంటి దైవ కార్యక్రమాలు మన ప్రాంతంలో జరగడం సంతోషకరమని అన్నారు.

# మీ ఆస్తులకు నేను కాపలాదారుడను...!

- కబ్జాదారుల భరతం పడతా...
- అవినీతి పరుల లెక్కలు తేలుస్తా...
- ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

**ఆదోని, మేజర్ న్యూస్:** ఆదోని నియోజకవర్గ ప్రజల ఆస్తులకు నేను కాపలాదారులుగా ఉంటానని, కబ్జాదారుల భరతం పట్టి అవినీతి పరుల లెక్కలు తేలుస్తానని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధి పేర్కొన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కూటమి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఇటీవల సర్వే నెం.321/ఏలో 6.51 ఎకరాల కోట్ల విలువ చేసే భూమిని రిజిష్టర్ కార్యాలయ సిబ్బందితో కుమ్మక్కై ఇతర ప్రాంతం వారు అక్రమ ధృవీకరణ పత్రాలు సృష్టించి రిజిష్టర్ చేసుకొని కటకటాలు అయిన విషయం విధితమే. సబ్ రిజిస్ట్రార్ హాజీమీయా చరిత్రను చూస్తే ఉమ్మడి కర్నూలు జిల్లా అవుకు సబ్ రిజిష్టర్ కార్యాలయంలో 2021లో మోసాలు చేయడంతో పోలీస్ కేసు నమోదై సస్పెండ్ అయినట్లు తెలిసిందన్నారు. బాధితుడు యగ్గటి ఈశ్వరప్పకు భరోసా కల్పిస్తూ, అక్రమ రిజిస్ట్రేషన్ పత్రాన్ని రద్దు పరుచుటకు ఉన్నత అధికారులకు సూచించడం జరిగిందన్నారు. అక్రమాలకు పాల్పడిన వారిపై మళ్లీ పునరావృత్తం కాకండా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించామన్నారు. నియోజకవర్గంలో ఎవరైనా ప్రజల ఆస్తుల జోలికి వస్తే నిర్భయంగా, అధైర్యపడకుండా వస్తే న్యాయం చేస్తానన్నారు. ఎంతటివారైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్‌రెడ్డి ప్రెస్‌మీట్‌లో మాట్లాడుతూ, ప్రజలు కోరుకున్న మార్పు ఇదేనా అని ప్రశ్నించడం జరిగింది. ఎమ్మెల్యేగా 10 సంవత్సరాలుగా ఉన్న సాయిప్రసాద్‌రెడ్డికి గుర్తు చేస్తున్నాను. మీ హయాంలో జరిగిన భూ కబ్జాలాపై ఏనాడైనా మాట్లాడినావా.? విలువైన ఆస్తులు, రిజిష్టర్ కావాలంటే నీకు కప్పం కడితేనే రిజిష్టర్ అయ్యేది. ఇది వాస్తవం కాదా...? సొంత భూ యజమానుల భూములకు అనవసరంగా రెడ్ మార్క్ వేయించి డబ్బులు వసూలు చేసింది నిజం కాదా... తహశీల్దార్ కార్యాలయ విరమణ పొందిన ఉద్యోగులచే లాభం పొందింది నీవు కాదా... ? అని ప్రశ్నిస్తున్నానన్నారు. పొలం రిజిష్టర్ కావాలంటే ఎమ్మెల్యేను ఎందుకు కలవాలని భూ యజమానులు అడిగితే మీ రౌడీ బ్యాచ్ పత్రాలు సక్రమంగా లేవని, చింపేసిన సంగతి మర్చిపోయావా..? ఎమ్మెల్యేగా గెలిచి 8నెలలు కావస్తున్నా, ఒక్కరైనా నన్ను సంప్రదించి రిజిష్టర్ చేసుకున్నారా అని సవాలు విసిరారు. రెడ్‌మార్క్‌లో అక్రమించుకోవడంలో సాయిప్రసాద్‌రెడ్డి ఉన్నాడా లేక పార్థసారధి ఉన్నాడా అని ప్రజలు గమనిస్తున్నారన్నారు. అక్రమణకు గురైన రిజిష్టర్ పత్రాలను రద్దు చేయిస్తున్న ఘనత మాది, ఇది కాదా మార్పు అంటే మీ హయాంలో ఒక్కటైనా రద్దు చేయించావా... పంచాయతీ పేరిట 100కోట్లు సంపాదించిన ఘనత నీది. విలువైన భూములు ఎక్కడ ఉండేది తెలుసుకోండి అంటూ బ్యాచ్‌లను తిప్పించావు... ఎమ్మెల్యేగా గెలిచాక రౌడీలు,గుండాలు, రియల్ ఏస్టేట్ వ్యాపారులు ఆదోనిలో కనబడుతున్నారా.. ఇది కాద మార్పు అని అన్నారు. ఇప్పటికైనా ప్రజలను రెచ్చగొట్టే మాటలు మానుకోవాలని హితవు పలికారు. సమావేశంలో జనసేన ఇంచార్జీ మల్లప్ప, టీడీపీ నాయకులు మాన్వి దేవేంద్రప్ప, గుడిసె కృష్ణమ్మ, శ్రీకాంత్‌రెడ్డి, ఫకృద్దీన్, బిజెపి నాయకులు కునిగిరి నీలకంఠ, విట్టా రమేష్‌లు పాల్గొన్నారు.

## జీవన మార్గంలో రాణించాలంటే చదువుకోవాలి

– ఉమ్రా యాత్రకు మంత్రి ఫరూక్



కొండపల్లిలోని హాజరత్ సయ్యద్ షా దర్గాను సందర్శించిన మంత్రి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఉమ్రా యాత్రకు బయలుదేరనున్నారు. ఈనెల 10వ తేదీ శుక్రవారం రాత్రి బయలుదేరి వెళ్లనున్నారు. ఉమ్రా యాత్రలో భాగంగా మక్కా, మదీనా ప్రార్థన మందిరాల సందర్శన అనంతరం 18వ తేదీన మంత్రి ఫరూక్ తిరిగి రానున్నారు. ఈ నేపథ్యంలో ఉమ్రా యాత్రకు బయలుదేరుతున్న మంత్రి ఫరూక్‌ను మైనారిటీ సంక్షేమ శాఖ ముఖ్య అధికారులు, ఇంకా పలువురు అమరావతిలోని క్యాంపు కార్యాలయంలో గురువారం శుభాకాంక్షలు తెలిపారు. ఉమ్రా యాత్ర విజయవంతంగా పూర్తి చేసుకోవాలని పలువురు దువా చేశారు. జీవన మార్గంలో ఏ రంగంలో రాణించాలన్నా, చదువుకోవడం ద్వారానే అది సాధ్యమవుతుందని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. గురువారం అమరావతిలోని తన క్యాంపు కార్యాలయంలో భారతదేశ తొలి ముస్లిం ఉపాధ్యాయురాలిగా, ఆదర్శప్రాయురాలిగా నిలిచిన షేక్ ఫాతిమా జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. షేక్ ఫాతిమా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం మంత్రి ఫరూక్ మాట్లాడారు. మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలేలతో కలిసి షేక్ ఫాతిమా కలిసి పనిచేశారని అన్నారు. బాలికా విద్య కోసం అహర్నిశలు కృషి చేసిన భారత తొలి ముస్లిం ఉపాధ్యాయురాలిగా షేక్ ఫాతిమా కార్యాచరణ అమలులో ఎన్నో ఇబ్బందులకు, భౌతికదాడులకు కూడా గురైనప్పటికి అనుకున్న లక్ష్యాన్ని పూర్తి చేసిన ఘనత సొంతం చేసుకుని భావితరాలకు ఆదర్శప్రాయురాలిగా నిలిచిందన్నారు. బాలిక విద్య కోసం ఎంతో కృషి చేసిన షేక్ ఫాతిమా సేవలను ప్రభుత్వం 8వ తరగతి పాఠ్య పుస్తకాల్లో ఆమె జీవిత చరిత్రను సేవలు, పడిన కష్టాలను సవిరంగా పేర్కొంటూ తెలుగు పాఠ్య పుస్తకంలో చేర్చి తగిన గౌరవం కల్పించడం జరిగిందని మంత్రి పేర్కొన్నారు. అనంతరం విజయవాడ సమీపంలోని కొండపల్లి గ్రామంలో జరిగిన హాజరత్ సయ్యద్ షా బొఖారి వారి 428వ ఉరుసు ముబారక్ ఉరుసు మహోత్సవం తొలి రోజు కార్యక్రమానికి మంత్రి ఫరూక్ హాజరయ్యారు. పురాతన దర్గాను సందర్శించిన మంత్రి ఫరూక్ చాదర్‌ను సమర్పించారు. ఈకార్యక్రమంలో ముస్లిం హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఫారూక్ షుబ్లీ, పలువురు ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి రూ.5లక్షలు అందజేత

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్:** మేజర్ గ్రామ పంచాయితీలోని 1వ వార్డులో ఉన్నటువంటి శ్రీ ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి గ్రామపెద్ద మాజీ ఎంపిపి బొమ్మన దశరథరామిరెడ్డి కాంట్రాక్టర్‌కు రూ.5లక్షలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి రూ.61 లక్షలు వ్యయం అవుతుందని ప్రతిపాదించగా అందులో రూ.31లక్షలు గ్రామపెద్ద బొమ్మన దశరథరామిరెడ్డి ఇస్తాననడంతో, గురువారం అడ్వాన్స్ రూపంలో రూ.5లక్షలు ఆలయాన్ని నిర్మించే కాంట్రాక్టర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు వడ్ల ఎల్లయ్యఆచారి, పెద్ద కోదండరాముడు, మాజీ ఎంపిటిసి రమేష్, అనకల బాలాజీ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



విరాళం ఇస్తున్న గ్రామపెద్ద బొమ్మన దశరథరామిరెడ్డి

# DSC/TET ENGLISH PRACTICE QUESTIONS

## Kinds & Forms of Sentences

SENTENCES
(Continued from last week..)

**44.Mohan said that she was ill.**
1. Simple
2. Complex 3. Compound
4. Complex-Compound

**45.The sun did not rise till nine. (Positive)**
1. The sun rises till nine.
2. The sun rised till nine.
3. The sun rose till nine.
4. The sun risen till nine.

**46.Don't you see the dark sky?**
1. General
2. Negative 3. Interrogative
4. Negative Interrogative.

**47.Let me write some quesitons.**
1. Statement 2. Advice
3. Imperative 4. Order

**48.No sooner had I Opened the door than the dog entered the room.**
1. Simple
2. Complex 3. Compound
4. Complex-Compound

**49.Choose the conjunction that can be used to write a compound sentence.**
1. No sooner………than……….
2. Hardly………..when…………
3. Neither………..nor………..
4. Scarcely………. When…………

**50.Choose the conjunction that can be used to write a compound sentence.**
1. As 2. Since
3. If 4. So

**51.I am not only a singer but also a dancer.**
1. Simple
2. Complex 3. Compound
4. Complex-Compound

**52.Do you know who I am?**
1. Simple 2. Complex
3. Compound 4. Complex – compound

**53.Having done my homework, I went out to play.**
1. Simple
2. Complex 3. Compound
4. Complex-Compound

**54.It being a holiday, I took rest.**
1. Simple
2. Complex 3. Compound
4. Complex-Compound.

**55.What he spoke on that occasion was unworthy of him.**
1. Simple
2. Complex 3. Compound
4. Complex-Compound.

**56.Choose the simple sentence :**
1. If you are thirsty, you can drink buttermilk.
2. He will miss the train unless he runs fast.
3. Being tired, he lay down on the sofa.
4. She didn't go to school as she was ill.

**57.Choose the compound sentence.**
1. I could not stop laughing when she told jokes.
2. He wishes to become rich, therefore he works hard.
3. Tell me where you live.
4. Seeing the police, he ran away.

**58.Choose the complex sentence :**
1. When Savitri was 12, she was offered a role.
2. Madhu is a doctor and Sita, a nurse.
3. He confessed his crime.
4. Work hard or you will fail.

**59.Do not treat me as if I were a child.**
1. Simple
2. Complex-compound



3. Compound
4. Complex.

**60.Compound sentence should have :**
1. At least one subordinate clause.
2. At least one main clause.
3. Two main clauses.
4. Two main clauses with at least a subordinate clause.

**61.Why don't you take rest at home?**
1. 'wh' question. 2. Order
3. Suggestion 4. Wish.

**62.I don't know where he is working now.**
1. Affirmative
2. Imperative
3. Negative Interrogative
4. Negative statement.

**63.Choose the imperative sentence among the following :**
1. Do they play games?
2. Do we read books?
3. Do what I have said.
4. Do you come to the party?

**64.My mother is a house wife. Choose the suitable question to get above answer.**
1. What is your Mother?
2. Who is your Mother?
3. What is your Mother doing now?
4. Which work did she do?

**65.Vikram, run fast. This is a/an :**
1. Declarative Sentence
2. Statement
3. Imperative Sentence
4. Both 1 & 2

**66.I do work. (Negative)**
1. Don't work
2. I don't do work.
3. I didn't do work.
4. I don't did work.

**67.She does work. (Interrogative)**
1. Does she does work?
2. Doesn't she does work?
3. Does she work?
4. Does she do work?

**68.Choose the grammatically correct sentence.**
1. She did not does work.
2. I did not do work.
3. They do not did work.
4. It does not did work.

**69.Choose the grammatically incorrect sentence :**
1. I do not do work.
2. She does not do work.
3. We did not did work.
4. They do not do work.

**70.She did not write anything. (Interrogative)**
1. Didn't she writes anything?
2. Didn't she write something?
3. Did she not write everything?
4. Didn't she write anything.

**71."Caleb Gattengo" is related to :**
1. Silent way
2. Direct method
3. Total Physical Response
4. Audio-Lingual Method.

**72.James Asher lays importance on :**
1. Writing composition
2. Reading comprehension.
3. Listening Comprehension
4. Communication.

**73."General Service List" is related to :**
1. Grammar Translation Method
2. Natural Method
3. Bilingual Method
4. West's New Method.

**74.Bilingual Method is a combination of :**
1. Grammar Translation method & Audio Lingual method.
2. Direct method & Grammar Translation Method.
3. Direct Method & Audio Lingual Method
4. Total Physical Response & Audio Lingual Method.

**75.Which was established in 1900 AD?**
1. Grammar Translation Method
2. Direct Method
3. Bilingual Method
4. West's New Method.

**76.This technique is great for teachers with minimal resources.**
1. The Mime
2. Hot seat
3. Where shall I go?
4. What's my problem?

**77.These are used to improve pronunciation.**
1. Oral Presentation
2. Role play
3. Tongue Twisters
4. Crossword Puzzles.

**78.It is to guide the students from examples to rules.**
1. Inductive Method
2. Deductive Method
3. Selective Method
4. Suggestive Method.

**79.The method is used to increase the linguistic intelligence.**
1. Audio-lingual
2. Child-Centered 3. Bilingual
4. TPR

**80.This method believes in "Learning by doing".**
1. GTM
2. Direct 3. TPR
4. Suggestopedia

**81.Pluralistic Approach :**
1. Eclectic Approach
2. Structural Approach
3. Oral Approach
4. Situational Approach.

**82.Humanistic Approach :**
1. Eclectic Approach
2. Suggestopedia
3. Natural Approach
4. Communicative Approach.

**83.Text book method :**
1. Natural Method
2. Grammar Translation Method
3. West's New Method
4. TPR

**84.This hypothesis is related to the acquisition of grammatical structures :**
1. Monitor Hypothesis
2. Natural Order Hypothesis
3. Input Hypothesis
4. Affective Filter Hypothesis.

### ANSWERS

44)2, 45)3, 46)4, 47)3, 48)2, 49)3, 50)4, 51)3, 52)2, 53)1, 54)1, 55)2, 56)3, 57)2, 58)1, 59)4, 60)3, 61)3, 62)4, 63)3, 64)1, 65)3, 66)2, 67)4, 68)2, 69)3, 70)4, 71)1, 72)3, 73)4, 74)2, 75)2, 76)1, 77)3, 78)1, 79)2, 80)3, 81)1, 82)2, 83)3, 84)2



Karthik Nitturu
English Faculty
Anantapur

# శ్రీ సంకల్ప్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** పట్టణంలోని బాలాజీ కాంప్లెక్స్‌లో గల శ్రీసంకల్ప్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీ సంకల్ప్ పాఠశాలల ఛైర్మన్ సుధాకర్ వారి సతీమణి రమ్యా రెడ్డి, ప్రిన్సిపల్ మరియు బోధన బోధనేతరసిబ్బంది,విద్యార్థులుపాల్గొన్నారు. మొదటగా లక్ష్మీపూజతో కార్యక్రమం లక్ష్మీపూజతో ప్రారంభం అయ్యింది పొంగలి నైవేద్యం సమర్పణ, చిన్నారులకు భోగి పళ్ళు పోయుట. విద్యార్థుల నృత్యాలు సంక్రాంతి పాటలు, డాన్స్‌లు, స్కిట్స్ , గాలి పటాలు ఎగురవేయుట. రంగవల్లుల పోటీలతో పాఠశాల ప్రాంగణమంతా కనువిందు చేసింది. కొందరు చిన్నారులు సాంప్రదాయ దుస్తులతో అలరించగా మరికొందరు చిన్నారులు పంచకట్టు లో ఆకట్టుకున్నారు. హరిదాసు",జంగమదేవర,బుడబుక్కల వేషధారణలో విద్యార్థులు అందరినీ అలరించారు. సంక్రాంతి మూడు రోజుల పండుగ భోగి, మకర సంక్రాంతి , కనుమ మూడు రోజుల పండుగను తలపిస్తూ సంబరాలు అంబరాన్నంటాయి. విద్యార్థులు గాలిపటాలు ఎగురవేస్తూ ఆనందోత్సవాలతో ముందస్తు సంక్రాంతి సంబరాలు ముగిశాయి. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పాఠశాల యాజమాన్యం ధన్యవాదములు తెలిపారు.

# అర్హులైన పేదలందరికీ ఇంటి స్థలాలను మంజూరు చేయాలి

**గూడూరు, మేజర్ న్యూస్ :** అర్హులైన పేదలందరికీ ఇంటి స్థలాలతోపాటు ఇంటి నిర్మాణానికి అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్ డిమాండ్ చేశారు. మండల పరిధిలోని చనుగొండ్ల గ్రామంలో గురువారం ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులుబి.కృష్ణ అధ్యక్షతన ఇంటి స్థలాల మంజూరు కొరకు పేదలు, కార్మికుల సమావేశాన్ని ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు నారా చంద్రబాబు నాయుడు అధికారంలోకి వస్తే పట్టణ ప్రాంతాల్లోని పేదలకు రెండు సెట్ల భూమి గ్రామీణ ప్రాంతాల పేదలకు మూడు సెంట్ల భూమిని ఇంటి స్థలపట్టాలుగా అందించడంతోపాటు ఇంటి నిర్మాణానికి నాలుగు లక్షల వరకు ఆర్థిక సహాయాన్ని అందిస్తామని హామీ ని ఇచ్చారన్నారు. టిడిపి కూటమి అధికారంలోకి వచ్చి ఏడు నెలలు గడుసున ఇప్పటివరకు



పేదలను ఉద్దేశించి మాట్లాడుతున్న ఆవుల శేఖర్

పేదలకు సంబంధించిన నీటి స్థలాలు గాని ఇంటి నిర్మాణ పథకాన్ని గాని మంజూరు చేసే ఆలోచన సీఎం చంద్రబాబు నాయుడు చేయలేదన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా లక్షలాది కుటుంబాల్లో ఒక ఇంటిలో వివాహాలు చేసుకొని ఇరుకైన ఇంటిలో నివాసం ఉండేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎన్నికల హామీలో భాగంగా ఇచ్చిన మాటను సీఎం చంద్రబాబు నాయుడు వెంటనే నెరవేర్చేందుకు పేదలకు ఇంటి స్థలాలతో పాటు ఇంటి నిర్మాణ పథకాన్ని అమలు చేయాలన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కృష్ణ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పేదలకు కేవలం ఒక సెంటును మాత్రమే పేదలకు అందించడంతో సరైన ఇంటిని నిర్మించుకోలేక లబ్ధిదారులు గృహ నిర్మాణాలను చేపట్టకుండా వదిలి వేశారన్నారు. ప్రస్తుత టిడిపి కూటమి ప్రభుత్వంలో అయినా పేదలకు రెండు నుంచి మూడు సెట్ల వరకు ఇంటి స్థల పట్టాలను అందించి, ఇంటి నిర్మాణానికి అవసరమైన ఐదు లక్షల వరకు ఆర్థిక సహాయని అందించి సొంతింటి కారణం సహకారం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే ఈనెల 10న గూడూరు పట్టణంలో ఇంటి స్థలాల మంజూరు కొరకు చేపట్టిన తహసిల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన కార్యక్రమానికి పేదలు, కార్మికులు తరలివచ్చి జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి బీడీల శ్రీనివాసులు, నియోజకవర్గం వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి శేషు కుమార్, ఆటో హమాలి కార్మికులు బాలు, ఉప్పరి బాలకృష్ణ, పింజరి దస్తగిరి, చాకలి రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# తహశీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన ఆర్డీఓ కిడారి సందీప్ కుమార్



ఫైలను తనిఖీ చేస్తున్న ఆర్డీఓ కిడారి సందీప్ కుమార్

**సి.బెలగల్ మేజర్ న్యూస్ :** సి.బెలగల్ మండల తహశీల్దార్ కార్యాలయాన్ని ఆర్డీఓ కిడారి సందీప్ కుమార్ గురువారం తనిఖీ చేశారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ శ్రీనివాస రెడ్డి సెలవు పై వెళ్లడంతో గత పదిరోజులుగా కుల ధ్రువీకరణ పత్రాలు, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు కుప్పలు తెప్పలుగా పేరుకుపోయాయి. దీనికి తోడు రీసర్వేలో తలెత్తిన భూసమస్యలు అధికమవడంతో రెవిన్యూ విభాగంలో సమస్యల పరిష్కారం కావడంలేదని సమాచారం అందుకున్న ఆర్డీఓ మండల తహసీల్దార్ కార్యలయం ను సందర్శించి రెవిన్యూ కార్యాలయంలో నెలకొన్న సమస్యలపై ఆరాతీశారు. వీలైనంత త్వరగా ప్రజల సమస్యలు పరిష్కారం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి తహశీల్దార్ పురుషోత్తముడు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన జూనియర్ రోల్‌బాల్ పోటీలు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** నగరంలోని రిడ్జ్ పాఠశాలలో గురువారం 16వ జాతీయ జూనియర్ రోల్‌బాల్ పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను ఆర్‌బీఎఫ్ఐ జాతీయ ఉపాధ్యక్షుడు చంద్రమౌళి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో క్రీడల్లో పాల్గొనాలన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నగరూరు రాఘవేంద్ర మాట్లాడుతూ కర్నూలులో జాతీయ స్థాయి క్రీడ నిర్వహించడం చాలా గర్వకారణమన్నారు. అనంతరం క్రీడాకారులు మార్చ్‌ఫాస్ట్ నిర్వహించారు. ఈ పోటీల్లో 400లమంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యావేత్త పుల్లయ్య, రిడ్జ్ పాఠశాల సీఈవో గోపినాథ్, కో-సీఈవో సౌమ్యగోపినాథ్, పాఠశాల డీన్ రాజేంద్రన్, ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్, నిర్వహకులు సునిల్‌రెడ్డి, మంజునాథ్, అనిల్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.



పోటీల్లో తలపడుతున్న క్రీడాకారులు

## పొన్నకల్లులో భక్తులకు తాగునీరు పంపిణీ

**గూడూరు, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పొన్నకల్లు గ్రామంలో అయ్య కొండ వెన్నెల స్వామి ఉరుసు పురస్కరించుకొని గురువారం గూడూరు పట్టణ చైతన్య యూత్ అధ్యక్షుడు, మాజీ జెడ్పిటిసి సభ్యుడు ఎల్ వెంకటేశ్వర్లు భక్తులకు చలివేంద్ర ద్వారా తాగునీటిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 28 సంవత్సరాలుగా అయ్యకొండ మిన్నెల స్వామి ఉరుసుకు వివరా ప్రాంతాల నుంచి వస్తున్న భక్తులకు దాహార్తిని తీర్చేందుకు స్థానిక బస్ షెల్టర్ వద్ద చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తూ వస్తున్నామన్నారు. మిన్నల స్వామి దర్శనానికి వస్తున్న భక్తులకు తాగునీటిని అందించేందుకు సహకరిస్తున్న తోటి యూత్ సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బజారి విశ్వనాథ ఆచారి మనోహర్ విజయుడు, మేకల గిడ్డయ్య, తదితరులు పాల్గొన్నారు



# పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలి

**కర్నూలు, మేజర్‌న్యూస్:** ఉపాధ్యాయులకు పెండింగ్‌లో ఉన్న ఆర్థిక బకాయిలను వెంటనే చెల్లించాలని పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు ఎన్‌వి.కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. గురువారం నగరంలోని పీఆర్‌టీయూ కార్యాలయంలో ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ




మాట్లాడుతున్న కరుణానిధి మూర్తి

సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కరుణానిధి మూర్తి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీఆర్‌సీ కమీషన్ ఏర్పాటు చేసి మధ్యంతర భృతిని ప్రకటించాలన్నారు. కేజీబీవీ ఉపాధ్యాయురాలుకు మినిమమ స్కేల్ వర్తింపజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రవిప్రకాష్, బాబురావు, సుదర్శనం, ఆదినారాయణరెడ్డి, రమణయ్య, నాగేశ్వరయ్య, శ్రీను, కొండారెడ్డి, వీరారెడ్డి పాల్గొన్నారు.

# ఐ జి ఎస్ స్కూల్లో సంక్రాంతి ముగ్గుల పోటీలు



ముగ్గులు వేస్తున్న దృశ్యం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** పట్టణ శివార్లలో ఉన్న ఆర్ పంపల్లె రోడ్డులో ఉన్న ఐ జి ఎస్ హైస్కూల్లో సంక్రాంతి ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు సంక్రాంతి యొక్క సందేశాన్ని తెలుపుతూ రంగురంగుల ముగ్గులు వేయడం వారి ప్రతిభకు నిదర్శనమని ఆళ్లగడ్డ యూనిట్ తరఫున దస్తగిరికి అభినందనలు తెలియజేశారు.

# మండల స్థాయి సూపర్-8 క్రికెట్ టోర్నమెంట్

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్:** సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఈనెల 11వ తేదిన కీశే.బొమ్మన శివశంకర్‌రెడ్డి జ్ఞాపకార్థం మండల స్థాయి సూపర్-8 క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నట్లు నిర్వహకులు బాలుర జడ్పిహెచ్ స్కూల్ ఛైర్మన్ యం.చిన్న గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా యం.చిన్న మాట్లాడుతూ సూపర్-8 క్రికెట్ టోర్నమెంట్‌ను దాతలు టిడిపి మండల యువ నాయకులు బొమ్మన రమాకాంత్‌రెడ్డి, టిడిపి మండల అధ్యక్షులు టి.బలరామ్‌గౌడ్, రామళ్ళకోట టిడిపి నాయకులు రామకృష్ణఆచారిల సహాయ సహకారాలతో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. టోర్నమెంట్‌ను ప్రారంభించడానికి ముఖ్య అతిథులుగా పత్తికొండ నియోజకవర్గం ఎమ్మెల్యే కేఈ.శ్యాంకుమార్, వెల్దుర్తి పట్టణ సిఐ మధుసూదనరావు, వెల్దుర్తి ఎస్సై బి.అశోక్‌లు పాల్గొంటారన్నారు. మొదటి బహుమతి రూ. 10,016లు, రెండవ బహుమతి రూ. 5,016లు అందజేయడం జరుగుతుందన్నారు. అసక్తి ఉన్న వారు ఈనెల 10వ తేదిలోపు 9391610171 నెంబర్‌కు ఫోన్‌పే, గూగుల్‌పే, పేటిఎంకు ఎంట్రీ ఫీజు రూ. 500లు చెల్లించాలన్నారు. మరిన్ని వివరాలకు రాంబాబు, బాబురావు, రాహుల్-9391610171, మహేష్-9347799218, రాజు-9346105560, చిన్న-9392553923,వెంకటేష్-9490226811,హనోక్-7780694940, గిరి-9390218704 నెంబర్లను సంప్రదించాలన్నారు.

# మురుగునీటిని తొలగించండి



**ఓర్వకల్లు,మేజర్ న్యూస్ :** రోడ్డుపై నిలుస్తున్న మురుగునీటిని తొలగించాలని నన్నూరు గ్రామటీడీపీ నాయకులు,ప్రజలు అధికారులను కోరారు. గురువారం మండల పరిధిలోని నన్నూరు గ్రామంలో ని 9వ వార్డులో రోడ్లపైనే మురుగునీరు నిలుస్తుందని దీంతో దుర్వాసన వెదజల్లుతుందని ప్రజలు త్రాగడానికి వేసిన మంచినీరు పైపు కూడా కాలువ నుంచే వెళ్తుందని ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని అధికారులు స్పందించి పైపులను తొలగించి మురుగునీరు నిల్వలేకుండా చూడాలని కోరారు.

# రాంకోసిమెంట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**కొలిమిగుండ్లమేజర్,న్యూస్:** కొలిమిగుండ్ల మండలంలోని కనకాద్రిపల్లె గ్రామంలో ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్ వారి ఆదేశాల మేరకు క్షయవ్యాధి నిర్మూలన దిశగా ప్రచారం కార్యక్రమంలో భాగంగా రాంకో సిమెంట్ యాజమాన్యం వారు గురువారంనాడు నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. కనకాద్రిపల్లె గ్రామంలోని సచివాలయంలో డాక్టర్ శశిధర్ ఆధ్వర్యంలో రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో 218 మంది రోగులు వైద్య సేవలు వినియోగించుకున్నారు. రెండు నెలలకు సరిపడే మందులు ఉచితంగా పంపిణీ చేసినట్లు డాక్టర్లు తెలిపారు. ఆరోగ్యంపట్ల తీసుకోవలసిన పలు జాగ్రత్తలను రోగులకు సూచించారు. వ్యాధులపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో మైన్స్ జి.ఎం అజ్మల్ అహ్మద్, మైన్స్ డీఎం నాయుడు, నరేష్, డాక్టర్ శశిధర్, సంస్థ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



సూర్య

శుక్రవారం | 10 జనవరి 2025

# చిన్న,వీధి వ్యాపారస్తుల సంక్షేమానికి సహకరిస్తాం

- వీధి వ్యాపారస్తుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు : మంత్రి ఫరూక్
- రాష్ట్రవ్యాప్తంగా పట్టణాలలో స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ జోన్స్ ఏర్పాటు..
- మెప్మా ద్వారా సంక్షేమ పథకాలు..

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** నంద్యాల జిల్లా చిన్న, వీధి వ్యాపారస్తుల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం, సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ గుర్రాల రవి కృష్ణ ఆధ్వర్యంలో రాష్ట్ర మైనారిటీ సంక్షేమ,న్యాయ శాఖ మంత్రి ఎన్. ఎం.డి. ఫరూక్,తెలుగు దేశం పార్టీ నాయకులు ఫయాజ్ లను స్థానిక కార్యాలయంలో కలవడం జరిగింది.నంద్యాల జిల్లా చిన్న, వీధి వ్యాపారస్తుల సంక్షేమ సంఘం నూతన అధ్యక్షులు మహబూబ్ బాషా, ప్రధాన కార్యదర్శి చిన్న మాతంగి ఉమా మహేష్,ఇతర కార్యవర్గ సభ్యులను డాక్టర్ రవి కృష్ణ మంత్రి ఫరూక్, ఫయాజ్ లకు పరిచయం చేశారు.డాక్టర్ రవి కృష్ణ, మహబూబ్ బాషా చిన్న వీధి వ్యాపారస్తుల సంక్షేమానికి చేపట్టవలసిన కార్యక్రమాలు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ స్పందిస్తూ మెప్మా ద్వారా వీధి వ్యాపారస్తులలో అవసరమైన వారికి నూతన గుర్తింపు కార్డుల జారీ,ఇది వరకు ఇచ్చిన కార్డుల రెన్యువల్ చేస్తారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం వీధి వ్యాపారస్తుల సంక్షేమానికి పెద్ద ఎత్తున ప్రత్యేక ప్రణాళిక రూపొందించిందని, ప్రతి పట్టణంలో స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ జోన్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, పైలట్ ప్రాజెక్టు నెల్లూరు జిల్లా



మైపాడు రోడ్డులో ఏర్పాటు చేస్తున్నారని, నంద్యాలలో కూడా స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ జోన్ ఏర్పాటుకు కృషి చేస్తామని అన్నారు. కేంద్ర వీధి వ్యాపారస్తుల రక్షణ చట్టానికి అనుగుణంగా టౌన్ వెండింగ్ కమిటీ ఏర్పాటు చేసి, మెప్మా ద్వారా వీధి వ్యాపారస్తుల సంక్షేమ పథకాలు అమలు చేస్తామన్నారు.డాక్టర్ రవి కృష్ణ మంత్రి ఫరూక్ సానుకూల స్పందనకు ధన్యవాదాలు తెలిపారు.మంత్రి ఫరూక్ ను సంఘం తరపున సత్కరించారు. తెలుగు దేశం పార్టీ నాయకులు ఫయాజ్,నంద్యాల జిల్లా చిన్న, వీధి వ్యాపారస్తుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు మహబూబ్ బాషా, ప్రధాన కార్యదర్శి చిన్న మాతంగి ఉమా మహేష్, ఉపాధ్యక్షులు అజీజ్ ఖాన్, మద్దినేని వెంకటరమణ, కోశా ధికారి ఎస్.ఎ.అలీమ్, సంయుక్త కార్యదర్శులు షేక్ ఖాజా హుస్సేన్, పిచ్చిక లోకేష్, మహబూబ్ బాషా (మున్నా), బాణాల వెంకటేశ్వర్లు ఆచారి, కార్యవర్గ సభ్యులు శివ ఆచారి, షేక్ పాంషావలి, గద్వాల బ్రహ్మయ్య, నిమ్మకాయల మహబూబ్ బాషా, పోతురాజు సంధ్యారాణి, గఫార్, వెంకటేశ్వర్లు, షేక్ అబ్దు ల్, దూదేకుల మస్తాన్,వడ్డే నాగరాజు, టి.వెంకటరమణ, వడ్డే పెద్దయ్య పాల్గొన్నారు.

# ట్రాఫిక్ అంతరాయం లేకుండా అప్రమత్తంగా ఉండండి



ట్రాఫిక్ అంతరాయం కలగకుండా అధికారులకు సూచనలిస్తున్న జిల్లా ఎస్పి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** ఆత్మకూరు పట్టణంలో అత్యంత భక్తి శ్రద్దలతో మూడు రోజుల పాటు జరిగిన ఇస్తేమా వేడుకలలో చివరి రోజు ఎస్పి సందర్శించి భద్రత ఏర్పాట్లును పరిశీలించి ట్రాఫిక్ అంతరయం కలగకుండా పోలీసులు అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.గురువారం ఇస్తేమా చివరి రోజు ఇస్తేమా జరుగుతున్న ప్రాంతంలో భద్రత ఏర్పాట్లను పరిశీలించి ఇస్తేమా ముగియడంతో స్వయంగా ఎస్పి ట్రాఫిక్‌ను క్లియర్ చేస్తు అధికారులకు దిశా నిర్ధేశకాలను చేశారు. ఇస్తేమా ప్రాంతం, షాదీఖానా, గీతాభవన్ హోటల్, విద్యుత్ కార్యలయం, సిద్దెపల్లె క్రాస్ రోడ్డు, నంద్యాల టర్నింగ్, కొత్తగా నిరిస్తున్న హైవే ఫోర్‌లైన్ జక్షన్ తదితర ప్రాంతాల్లో ఎస్పి ప ర్యటించి స్వయంగా ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభాస్థలి నుంచి నమాజ్ చేసిన అనంతరం ముస్లీం సోదరులు ఒకేసారి బయటకే వచ్చే అకాశం ఉన్నందున బయటకు వచ్చే దారి వద్ద అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. పార్కింగ్ ప్రాంతంలో వాహనాలను క్రమ పద్దతిలో పంపిస్తు ట్రాఫిక్ అంతరాయం కలకుండా చూడాలన్నారు. ఆర్టిసి సిబ్బందితో మాట్లాడి వివిధ ప్రాంతాలకు వెళ్లే బస్సులు వరుస క్రమంలో పంపించాలన్నారు. కంట్రోల్ రూము నుంచి సిసి కెమెరాల ద్వారా ట్రాఫిక్‌న పరశీలిస్తు అంతరాయం కలిగిన వెంటనే అధికారులకు మ్యాన్ ప్యాక్‌ద్వారా సమాచారం ఇవ్వాలన్నారు. బందోబస్తుకు వచ్చిన సిబ్బంది ఇస్తేమాకు వచ్చిన ప్రతి ఒక్కరు వెళ్లే వరకు విధుల్లోనే కొనసాగాలన్నారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ట్రాఫిక్ విధులలో ఉన్న పోలీసులకు పలు సూచనలు చేశారు. ఈయన వెంట డిఎస్పి రామాంజి నాయక్, సిఐలు, ఎస్ఐలు ఉన్నారు.

# శ్రీశైల క్షేత్రంలో..
# నేడు ముక్కోటి ఏకాదశి



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఈవో శ్రీనివాసరావు

**శ్రీశైలం, మేజర్ న్యూస్ :** జనవరి 10న ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ స్వామిఅమ్మవార్లకు ప్రత్యేక ఉత్సవం నిర్వహిస్తున్నట్లు గురువారం దేవస్థానం ఈవో ఎం. శ్రీనివాసరావు తెలిపారు. ఈ ఉత్సవం సందర్భంగా ఆరోజు వేకువజామున శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను ఉత్తరద్వార దర్శనం, రావణవాహనసేవ నిర్వహించబడుతాయి.ఈ ఉత్సవంలో భాగంగానే ఉత్సవమూర్తులను స్వామివారి ఆలయ ముఖమండప ఉత్తరద్వారం నుండి వెలుపలకు తోడ్కొనివచ్చి ఆలయ ఉత్తర భాగంలో రావణవాహనంపై ఆశీనులను చేసి ప్రత్యేక పూజలు జరిపించబడతాయి.ముక్కోటి ఏకాదశి రోజు ఉదయం గం.3.00లకు ఆలయ ద్వారాలను తెరచి మంగళ వాయిద్యాల అనంతరం గం.3.30ని.లకు స్వామివారికి సుప్రభాతసేవ నిర్వహించబడుతుంది. తరువాత శ్రీ స్వామి అమ్మవార్లకు ప్రాతకాలపూజలు జరిపించి గం.4.30 ని.లకు స్వామివారికి, తరువాత అమ్మవారికి మహామంగళహారతులు జరిపించబడతాయి. అనంతరం ఉదయం 5.30నిలకు రావణవాహనసేవ జరిపించబడుతుంది. ఆ తరువాత శ్రీస్వామిఅమ్మవార్ల గ్రామోత్సవం నిర్వహించబడుతుంది.శ్రీ స్వామిఅమ్మవార్ల గ్రామోత్సవం తదుపరి ఉదయం గం.6.00ల తరువాత సర్వదర్శనం, ఆర్జితసేవలు ప్రారంభమవుతాయి.

## లైంగిక దాడులను
# అరికట్టడమే లక్ష్యం

**– జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్**

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** లైంగిక దాడులను అరికట్టమే లక్ష్యమని జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్ అన్నారు. లైంగిక నేరాల నుంచి పిల్లలకు రక్షణ కల్పంచాలనే ఉద్దేశ్యంతోనే అవగాహనకు ఆడియో, వీడియో సీడీని విడుదల చేశామన్నారు. గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో బ్యాడ్ టచ్ జరిగితే తీసుకోవాల్సిన చర్యలపై ఆడియో, వీడియో సీడీని ఎస్పీ ఆవిష్క రించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ చాలా చోట్ల చిన్న పిల్లలపై లైంగిక దాడులు జరుగుతున్నాయన్నారు. ఇలా జరిగితే 100కు గాని, 112కు గాని ఫిర్యాదు చేయాలన్నారు. పోలీసులకు సమాచారం అందిస్తే వెంటనే చర్యలు తీసుకుంటామన్నారు. అడిషనల్ ఎస్పీ అడ్మిన్‌హుసేన్‌పీరా, కర్నూలు డీఎస్పీ బాబుప్రసాద్, సీఐలు, ఎస్ఐలు, మహిళా పోలీసుస్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.




సీడీని ఆవిష్కరిస్తున్న దృశ్యం

# కర్నూలు సీఐడీ బృందానికి ప్రత్యేక ట్రోఫీ



**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** కర్నూలు జిల్లా సీఐడీ బృందానికి ప్రత్యేక ట్రోఫీ లభించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీఐడీ శాఖ మొట్టమొదటిసారిగా రోలింగ్ అవార్డును 2024లో ప్రారంభించింది. ఈ అవార్డుకు కర్నూలు జిల్లా సీఐడీ బృందం ఎంపికైంది. ఈ గత ఏడాది డిసెంబర్ 30వతేదీన మంగళగిరిలోని సీఐడీ ప్రధాన కార్యాలయంలో ఉత్తమ నేర పరిశోధకునిగా కర్నూలు సీఐడీ రీజినల్ ఆఫీస్‌కు చెందిన పి.ప్రసాద్‌రావును ఎన్నిక చేసి రోలింగ్ ట్రోఫీని అందజేశారు. ఈ మేరకు గురువారం ప్రసాద్‌రావు, అతని టీమ్‌ను సీనియర్ డీఎస్పీ వహీద్‌బాష ప్రత్యేకంగా అభినందించారు.

# 20 నుంచి రీ సర్వే ప్రారంభం

**– జాయింట్ కలెక్టర్ బి.నవ్య**



**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** జిల్లాలో ఈ నెల 20వతేదీ నుంచి ఆంధప్రదేశ్ రీ సర్వే ప్రాజెక్టు కింద జిల్లా సర్వే కార్య్ర కమం ప్రారంభం కానుందని జాయింట్ కలెక్టర్ బి.నవ్య పేర్కొన్నారు. గురువారం కలెక్టరే ట్లోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఆంధ్ర ప్రదేశ్ రీ సర్వే ప్రాజెక్టు కింద రీ సర్వే గురించి జిల్లాలోని ఆర్ఎస్‌డీటీలు, మండల సర్వేయర్లకు జేసీ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ జిల్లాలోని 25మండలాల్లో 25గ్రామాలను పైలెట్ గ్రామాలుగా ఎంపిక చేసుకొని సర్వేను ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఆర్డీవోల ఆధ్వర్యంలో రీసర్వేపై ప్రతి గ్రామంలో అవగాహన ర్యాలీలు నిర్వహిం చాలన్నారు. రీ సర్వేకు సంబంధించి ఇచ్చిన ఎస్ఓపీని తూచా తప్పకుండా పాటించాలన్నారు. సర్వే అధికారి మునికన్నన్, ఆర్ఎస్‌డీ టీలు, మండల సర్వేయర్లు, డిప్యూటీ తహసీల్దార్లు పాల్గొన్నారు.

# పంచాయతీరాజ్ నిధులు మంజూరు

**కర్నూలు ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** ఉమ్మడి కర్నూలు జిల్లాలోని 53మండల ప్రజాపరిషత్‌లకు2024-25ఆర్థిక సంవత్సరానికి గాను 3, 4 క్వార్టర్ల నిధులు మంజూరు చేసినట్లు జడ్పీ సీఈవో నాసరరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ కమిషనర్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ ఆదేశానుసారం తలసరి గ్రాంటు రూ.1,52,45,944లు, సీనరేటు గ్రాంటు రూ.3,93,44,687, ఎంపీటీసీ సభ్యులకు గౌరవ వేతనం రూ.2,25,95,586 లు మండల ప్రజాపరిషత్ నిధులకు మంజూరు చేయడం జరిగిందన్నారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారులు ప్రభుత్వ నిబంధనల మేరకు నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# భక్తులు మృతి చెందడం బాధాకరం

**– టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వై.నాగేశ్వరరావుయాదవ్**



**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామి వైకుంఠ ద్వార దర్శనం టోకెన్ల జారీలో జరిగిన తొక్కిసలాటలో 6మంది భక్తులు మృతిచెందడం బాధకరమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వై.నాగేశ్వరరావుయాదవ్ అన్నారు. గురువారం నగరంలోని టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సంఘటన జరగడం మనస్తాపానికి గురిచేసిందన్నారు. మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేస్తున్నామన్నారు. గాయపడిన వారు త్వరలో కోలుకోవాలని ఆకాంక్షించారు. వైకుంఠ ద్వార దర్శనం 10రోజులపాటు ఉంటుందన్న విషయాన్ని భక్తులు గుర్తించుకొని తొందరపడకుండా దైవదర్శనం చేసుకోవాలన్నారు. టీటీడీ అధికారులు రానున్న రోజుల్లో ఇలాంటి సంఘటనలు జరుగకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం రూ.25లక్షలు ప్రకటించిందని, గాయపడిన వారిని కూడా ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. టీడీపీ నాయకులు నాగేంద్రకుమార్, వలసల రామక్రిష్ణ, జేమ్స్, అబ్బాస్, సత్రం రామక్రిష్ణుడు, షేక్షావలి, అఖిల్ పాల్గొన్నారు.